ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 7[illegible]

ఉదయం ★ ★ Regd. A-384

ఆంధ్ర భూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు 29-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-20
నెలకు	రు. 2-85	రు. 2-50

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు

క్యాబినెట్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ 18	4-00
100 అం 12 నెలలు		3-00
కంపెనీలు పెండరు, కోర్టు నోటీసులు	..	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	..	4-00

110271

సంపుటి 2 సంచిక 134 ★ సికిందరాబాద్, 26-2-1962 సోమవారం ★ 4 పేజీలు 7 నయా పైసలు

సంజీవయ్య, సంజీవరెడ్డి అఖండ విజయం

ముఖ్యమంత్రులు డాక్టర్ బి.సి.రాయ్, బి.పి. చాలిహా, బినోదానందరూ ప్రభృతుల గెలుపు

ఓటువేయాలంటే వృద్ధులకు యువతి ఆధారం అవసరమైందికాబోలు

ఆంధ్రలో శాసనసభ ప్రతిపక్షనాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ఎన్నిక

వివిధ రాష్ట్రాలలో కాంగ్రెస్‌కు అత్యధిక స్థానాలు

దేశవ్యాప్తంగా ప్రారంభమైన తృతీయ సాధారణ ఎన్నికలు నేటితో దాదాపు సమాప్తమైనాయి. ఆదివారంరాత్రి ఇంతవరకు వెలువడిన ఫలితాలనుబట్టి కాంగ్రెస్‌కు వివిధ రాష్ట్రాలలో ఎక్కువ స్థానాలు లభించాయి ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీస్థానాలకు పోటీచేసిన ముఖ్యమంత్రి సంజీవయ్య. కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి అధిక మెజారిటీతో గెలుపొందారు.

ప్రతిపక్షనాయకుడైన శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య గన్నవరం నియోజకవర్గంలో గెలుపొందారు ఇదిఇలాఉండగా, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి సి రాయ్, అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా, బీహార్ ముఖ్యమంత్రి శ్రీ బినోదా సందరూలు గెలుపొందినట్టు కూడా ఫలితాలు తెలుపుతున్నవి.

సంజీవరెడ్డి గెలుపు

హైదరాబాదు, ఫిబ్రవరి 25

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి, ధోన్ నియోజకవర్గంనుంచి. అసెంబ్లీకి ఎన్నికైనారు.

శ్రీ సంజీవరెడ్డి 31,872ఓట్ల మెజారిటీతో తన ప్రత్యర్థిని శ్రీమతి లక్ష్మీశ్వరమ్మ తదితరఅభ్యర్థులను ఓడించారు.

ఓట్ల వివరాలు

నియోజకవర్గం: ధోన్

మొత్తం ఓటర్లు:	66,605
పోలైనవి:	39,826
శ్రీ యన్, సంజీవరెడ్డి (కాం):	33201
శ్రీమతి లక్ష్మీశ్వరమ్మ (స్వ):	1629
శ్రీ యస్. మల్లయ్యశెట్టి(స్వ):	1130
శ్రీమతి వెంకటేశ్వరమ్మ (స్వ):	1092
శ్రీ కె. వెంకటస్వామి (స్వ):	601
శ్రీ రాములు (స్వ):	172
చెల్లని ఓట్లు:	1301

శ్రీ సంజీవరెడ్డి ప్రత్యర్థులందరూ డిపాజిట్లు కోల్పోయారు.

సంజీవయ్య ఎన్నిక

హైదరాబాద్, ఫిబ్రవరి 25

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లాలోని కోడుమూరు నియోజకవర్గంనుంచి రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైనారు. ఆయన 70 00 ఓట్ల మెజారిటీతో గెలిచారు.

శ్రీ సుందరయ్య విజయం

హైదరాబాద్, ఫిబ్రవరి 25

రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడైన శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య (కమ్యూనిస్టు) గన్నవరం నియోజక వర్గంనుండి 4801 ఓట్ల మేజారిటితో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. యస్. ప్రకాశరావుపై గెలుపొందారు.

శ్రీ సుందరయ్యకు 28264 ఓట్లు రాగా ఆయన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. యస్. ప్రకాశరావుకు 23463 ఓట్లు లభించాయి గత పారి ఎన్నికలలో ఇదే నియోజక వర్గంనుంచి శ్రీ సుందరయ్య 821 ఓట్ల మేజారిటీతో గెలుపొందారు.

పాలకొల్లులో కాంగ్రెస్ అభ్యర్థి విజయం

హైదరాబాద్, ఫిబ్రవరి 25

పశ్చిమ గోదావరిజిల్లా పాలకొల్లు నియోజక వర్గంనుండి పోటీచేసిన కాంగ్రెసు శాసనసభ్యుడు అద్దేపల్లి సత్యనారాయణ నాలుగువేల మెజారిటీతో గెలిచారని ఇక్కడికిఅందిన సమాచారం బట్టి తెలుస్తున్నది.

మొత్తం వోట్లు	60593
పోలైన వోట్లు	48016
అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి (కాంగ్రెస్)	24028
పోలిశెట్టి శేషావతారం	20091
గొల్లాకృపాదానం (స్వ)	2484
జ్ఞానసాగేశ్వరరావు (సో)	865
చెల్లని ఓట్లు	1169

సుల్తానాబాద్‌లో స్వతంత్ర అభ్యర్థి గెలుపు

హైదరాబాద్, ఫిబ్రవరి 25

సుల్తానాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి శ్రీ మల్లారెడ్డి ఎన్నికలలో గెలిచారు.

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ డి. రామచందరావు ఓడిపోయారు.

నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య: 59710

పోలైన ఓట్లు:	31570
రద్దయిన ఓట్లు:	1626

ఓట్ల వివరాలు:

శ్రీ మల్లారెడ్డి:	16166
శ్రీ డి. రామచంద్రారెడ్డి (కాం)	7966
శ్రీ పి. జనార్దనరెడ్డి (సోషలిస్టు)	2891
శ్రీ కె. శాంతారావు: (స్వ)	2547

నాగూరు కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

హైదరాబాదు, ఫిబ్రవరి 25

ప్రస్తుత శాసనసభ్యుడుగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ అడ్డాకుల లక్ష్మీనారాయణ, శ్రీకాకుళం జిల్లాలో నాగూరు (పెద్దూర్లు జాతుల) నియోజక వర్గంనుంచి,ఆ అసెంబ్లీకి ఎన్నికైనారు.

ఓట్ల వివరాలు

ఓటర్ల సంఖ్య	62,663
పోలైన ఓట్లు	22,406
అడ్డాకుల లక్ష్మీనారాయణ(కాం)	6973
కేళ్ళ చినప్పదొర (స్వతంత్ర)	4715
బిడ్డిక శ్రీరాములు (కమ్యూ)	6745
రద్దయిన ఓట్లు	1975

పాచిపెంట నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి విజయం

హైదరాబాద్, ఫిబ్రవరి 25

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఉప్పల సూరిదొర పాచిపెంట నియోజకవర్గ నుండి రాష్ట్ర శాసనసభకు ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు:	45467
పోలైన ఓట్లు:	19201
ఉప్పల సూరిదొర (కాం.)	8225
జన్ని ముత్యాలు (స్వ.)	5459
రాయల అన్నయ్య (స్వ.)	4804
చెల్లని ఓట్లు:	1313

(మిగత 3వ పేజీలో)

అధిక మెజారిటీతో అస్సాం ముఖ్యమంత్రి చాలిహా విజయం

శివ్‌సాగర్, ఫిబ్రవరి 25

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బిమల ప్రసాద్ చాలిహా, నేడు సోనారి నియోజకవర్గంనుంచి అధిక మెజారిటీతో గెలుపొందినట్టు ప్రకటించారు.

ఆయనపై పోటీచేసిన ప్రజా సోషలిస్ట్ అభ్యర్థి 7500 ఓట్ల తేడాతో ఓడిపోయారు.

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ ఝూ ఎన్నిక

పాట్నా, ఫిబ్రవరి 25

బీహార్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బినోదానంద ఝూ రాజమహాల్ నియోజక వర్గంనుంచి రాష్ట్ర అసెంబ్లీకి స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ నాథ్‌మల్ డౌకా నియాకంటే శ్రీ ఝూకు 1456 ఓట్లు అధికంగా లభించినవి.

శ్రీ ఝూతో ఈ నియోజకవర్గంలో స్వతంత్రపార్టీ, జనసంఘం, జార్ఖండ్, రామరాజ్య పరిషత్తు అభ్యర్థులు ఒక స్వతంత్ర అభ్యర్థి పోటీచేశారు.

డాక్టర్ బి.సి.రాయ్ ఎన్నిక

కలకత్తా, ఫిబ్రవరి 25

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి.సి.రాయ్ బంకురా జిల్లాలోని సాల్తోరా నియోజకవర్గంలోని అసెంబ్లీకి ఎన్నికైనారు.ఆయన కలకత్తాలోని చౌరంగీ నియోజక వర్గంనుంచి కూడా పోటీ చేశారు, ఈ నియోజకవర్గంలో ఓట్ల లెక్కింపు రేపు జరుగుతుంది.

డాక్టర్ బి. సి. రాయ్ 6000 ఓట్ల మెజారిటీతో గెలిచారు.

ఓట్ల వివరాలు:-

నియోజకవర్గం; సాల్తోరా, ఓటర్ల సంఖ్య: 58,889, డాక్టర్ రాయ్: 10,181,

వోటు చేసి సంతోషంతో ఇంటికి వెళుతున్న శతవృద్ధు

రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా సమాప్తి

జంటనగరాలలో సుల్తాన్ బజార్ ముషీరాబాద్ ప్రాంతాలలో మమ్మరంగా ఓటింగు

హైదరాబాదు, ఫిబ్రవరి 25

రాష్ట్రంలో నేడు మిగిలిన 25 అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగు ప్రారంభమైంది. ఈనియోజకవర్గాలలో 10 జంటనగరాలలో 2 విజయవాడలో, మిగతావి తదితర ముఖ్యపట్టణాలలో ఉన్నవి.

నేడు పోలింగుజరిగే లోకసభ నియోజకవర్గాలలో హైదరాబాద్‌లోని లోకసభ నియోజకవర్గాల, 10 ఇతర నియోజకవర్గాలలోని భాగాలు ఉన్నవి.

నేటి లోకసభ పోలింగుజరిగే నియోజకవర్గాలలో కేంద్రమంత్రులు, అహమద్ మొహియుద్దీన్, కొత్తర ఘురామయ్య, అఖిలభారత జనసంఘం అధ్యక్షుడు శ్రీ అవసరాల రామారావు పోటీచేస్తున్నారు.

అసెంబ్లీ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి మాసూమాబేగం పోటీచేస్తున్న నియోవర్గాలలో నేడే పోలింగు జరుగుతున్నది.

జంట నగరాలలోని కొన్ని ప్రాంతాలు మినహా తక్కిన ప్రాంతాలలో పోలింగు మందకొడిగా జరుగుతున్నది. ఓటర్లలో ఉత్సాహం కనబడటం లేదు. రంజాన్ పండుగ ఫలితంగానో ఏమో ముస్లిం ప్రాంతాలయిన మలక్‌పేట పత్తర్‌గట్టి, యాకుత్‌పురాలో పోలింగు ప్రారంభమైన ఒకటి రెండు గంటల వరకు బహు మందకొడిగా జరిగింది.

కాని పారిశ్రామిక ప్రాంతమైన ముషీరాబాద్ నియోజకవర్గంలో పోలింగ్ బహు మరుకుగా జరుగుతున్నది.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిణి శ్రీమతి మాసూమాబేగం పోటీ చేస్తున్న పత్తర్‌గట్టి అసెంబ్లీ నియోజకవర్గంలో పురుషులకంటే స్త్రీలే. అధిక సంఖ్యలో పోలింగు బూతుల వద్ద క్యూలలో నిల్చొని ఓటు చేయడానికి ఆతురతతో వేచి ఉండడం ప్రత్యేకమైన విషయం.

ఎల్బన్ డిప్యూటీ కార్యదర్శి నేటి ఉదయం నగరంలోని వివిధ పోలింగు కేంద్రాలను సందర్శించి వోటర్లు అధిక సంఖ్యలో వస్తున్న కేంద్రాలలో పోలింగును త్వరిత గతిని జరుపవలసిందిగా సూచనలు చేశారు.

సికిందరాబాద్ లోకసభ నియోజకవర్గంలో పోలింగు సంతృప్తికరంగా సాగుతున్నట్టు తెలుస్తున్నది.

యాకుత్‌పుర నియోజక వర్గంలో గౌలిపుర ప్రాంతం మినహా తక్కిన ప్రాంతాలలో పోలింగు ప్రశాంతంగా జరిగింది ఈ ప్రాంతంలో ఒకపార్టీ కార్యకర్తలు తమకు ఓటుచేయ వలసిందిగా కత్తిచేత బుచ్చుకొని ఓటర్లను బెదరిస్తున్నారని మరోపార్టీ కార్యకర్తలు వారిని మందలించారు. కాని పోలీసులు వెంటనే ఆ ప్రాంతానికి వెళ్ళి సర్దుబాటు చేశారు.

పోలింగ్ సు ప్రశాంతంగానిర్వహించటానికి పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. కొన్ని కీలకప్రాంతాలలో సంచార పోలీసు దళాలను ఉంచారు.

జంట నగరాలలో పోలింగు కేంద్రాలలో కల్లా సుల్తాన్ బజార్ నియోజక వర్గంలోని వివేక వర్ధని బాలికోన్నత పాఠశాల పోలింగు బూతులో అత్యధిక శాతం ఓట్లు పోలయ్యాయి. ఈ బూతుకు చెందిన 1090 ఓటర్లలోను 613 మంది మధ్యాహ్నాని కల్లా ఓటు చేశారు.

నగర మొత్తంలో పురుషుల కంటె స్త్రీలే అధికంగా ఓటు చేయడానికి వస్తున్నారు.

ఎడనూతల గ్రామంలో పోలీసు కాల్పులు

వరంగల్, ఫిబ్రవరి 25

చెన్నూరు నియోజక వర్గంలో యడనూతల గ్రామంలో, సంచార పోలీసులు జరిపిన కాల్పులలో ఒక వ్యక్తి మరణించారని ఇక్కడ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌కు అందిన వైర్లెస్ వార్తల వల్ల తెలుస్తున్నది. చట్ట వ్యతిరేకంగా చేరిన ఒక గుంపుపై ఈ కాల్పులు జరిగినట్లు తెలుస్తున్నది.

ఈ సమాచారం అందిన వెంటనే జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ సుసల్ కుమార్, విచారణ జరుపుటకు హుటా హుటి ఆ ప్రాంతానికి వెళ్లారని తెలిసింది. ఇంకా వివరాలేమీ అందలేదు.

జీపు ప్రమాదంలో స్వతంత్ర అభ్యర్థి మృతి

కూచ్‌బిహార్, ఫిబ్రవరి 25

అరిపూర్ దౌర్ అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీచేస్తున్న స్వతంత్ర అభ్యర్థి శ్రీ నీలకంఠరాయ్, అరిపూర్ దౌర్ మునిసిపల్ కమిషనర్ పేటిసాయంత్రం ఒక జీపు ప్రమాదంలో మరణించారు.

ఇండోర్ తహసీల్ నియోజకవర్గం నుంచి మధ్యప్రదేశ్ కార్మికమంత్రి శ్రీ వి. వి. ద్రావిడ్ ఎన్నికయారు.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌దే పైచేయి

భోపాల్ ఫిబ్రవరి 25

288 స్థానాలు కల మధ్యప్రదేశ్ అసెంబ్లీలో నేడు అర్ధరాత్రివరకు వెలువడిన22స్థానాలఫలితాలలో కాంగ్రెసుకు 18 స్థానాలు లభించాయి.

స్వతంత్రులకు మూడు, జనసంఘానికి 2, స్వతంత్రపార్టీకి 2, సోషలిస్టు, హిందూమహాసభ లకు ఒక్కొక్క స్థానం లభించాయి.

లాల్ బహదూర్ నగర నియోజక వర్గంనుంచి మధ్యప్రదేశ్ అసెంబ్లీకి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ తుమన్‌లాల్ ఎన్నికయినట్టు నేడు ప్రకటించారు.

వివరాలు: లాల్ బహదూర్ నియోజకవర్గం (రిజర్వుడు) మొత్తం ఓటర్ల సంఖ్య: 49,318 పోలయినవి 10,952

తుమన్‌లాల్ (కాం):	4,947
వర్మనిహ (పి. యస్. పి.):	3,220
ఉత్తమ్ (ఆర్, ఆర్. పి.):	575
మన్‌భోధి (కమ్యూ):	466
చెల్లని ఓట్లు:	844

ప్రస్తుత సభ్యుడు: భూతనాథ్ (కాం)

సారంగ్‌పూర్

సారంగపూర్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి జనసంఘం అభ్యర్థి శ్రీగంగారామ్ జాతవ్ ఎన్నికయినారు.

వివరాలు:

మొత్తం ఓటర్ల సంఖ్య:	49,953
పోలయిన ఓట్లు:	20,695
గంగారాం జాతవ్ (జ. సం):	9,009
లోండా (సో):	1,995
భగవతీలాల్ (కాం):	6,866
శివ (సర్):	1,156
చెల్లని ఓట్లు:	1,667

ప్రస్తుతసభ్యుడు: తన్వార్ లాల్ (కాం)

ఉజ్జయిని (దక్షిణ)

ఉజ్జయిని దక్షిణ అసెంబ్లీ నియోజక వర్గంనుంచి కాంగ్రెస్ అభ్యర్థిని శ్రీమతి హాన్సా బెన్ ఎన్నికయారు.

వివరాలు:

మొత్తం ఓటర్ల సంఖ్య:	57,374.
పోలయినవి :	29,679
హాన్సాబెన్ (కాం) :	13,619
సుమర్ సింగ్ ఒలాం సింగ్ (జ.సం):	8,571
బాబా మోర్ సింగ్ (స్వ):	4,990
గణేశ్ రాంగోపాల్ (స్వ):	911
సీతారామ్ అమర్ జీ (స్వ):	558
చెల్లని ఓట్లు :	1030.

ప్రస్తుత సభ్యుడు : వి.వి. అయ్యావిత్ (కాం)

ఉజ్జయిని (ఉత్తరం)

ఈ నియోజకవర్గంనుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ అబ్దుల్ గయ్యూర్ ఖురేషీ ఎన్నికయారు.

వివరాలు;

మొత్తం ఓట్లసంఖ్య:	43,289,
పోలయినవి	30 166
అబ్దుల్ గయ్యూర్ ఖురేషీ(కా)	11 912
రాజేంద్రకుమార్ జైన్ (స్వ)	8 577
రాధేశ్యామ్ గణపతిలాల్ (జ. సం)	8,082

(మిగత 3వ పేజీలో)

అంధ్రలో పార్టీల బలాబలాలు

ప్రకటించిన స్థానాలు:	38
కాంగ్రెస్	27
(పోటి లేకుండా గెలిచినవి 6)	
కమ్యూనిస్టు	7
స్వతంత్రపార్టీ	1
స్వతంత్రులు	3

వివిధరాష్ట్రాల ఎన్నికల ఫలితాల సంగ్రహరూపం

ఆదివారంనాడు అర్ధరాత్రివరకు వివిధ రాష్ట్రాలలో మొత్తం 116 అసెంబ్లీ స్థానాల ఫలితాలు ప్రకటించారు.

పార్టీల బలాబలాలు

కాంగ్రెస్ 28,	కమ్యూనిస్టు 8,
ద్రావిడమునేత్రకజగం (మద్రాస్) 4,	
స్వతంత్రులు 4	

అస్సాం కొండప్రాంతాల వాయకుల సమ్మేళనం-3,సోషలిస్టుపార్టీ-2హిందూ మహాసభ-1, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ-1,లోకసేవక సంఘం-1,జనసంఘం 4, స్వతంత్రులు-11, జమ్మూకాశ్మీర్‌లో ప్రకటించిన 36 స్థానాలలో 35,అధికారపక్షానికి లభించాయి.

జమైకా క్రికెట్ పోటీ

ఇండియాకు 8 వికెట్లకు 333 పరుగులు

కింగ్స్టన్-జమైకా ఫిబ్రవరి 25

ఇండియా జమైకాల మధ్య ఇక్కడ జరుగుతున్న రెండు రోజుల క్రికెట్ పోటీలో ఇండియా మొదటి ఇన్నింగ్సులో నిన్న 8 వికెట్ల నష్టానికి 333 పరుగులుచేసి డిక్లేర్ చేసింది.

జమైకా నిన్న ఆట ముగిసేలోగా ఒక వికెట్టు నష్టానికి 35 పరుగులుచేసింది

స్కోరు పువరాలు:

కంట్రాక్టర్: సి. పారిస్ బి. స్కార్లట్	46
జయసింహ: ఎల్. బి. డబ్ల్యు కోహెన్	0
మంజ్రేకర్: సి. స్కార్లెట్ బి. హాల్ వూమ్	86
పటౌడీ: సి స్టెర్లింగ్ బి. హాకిన్స్	20
సర్దేశాయ్: సి. రిచార్డ్, బి. స్టెర్లింగ్	58
బోర్డే,సి. అండ్ బి. మాథ్యూస్	- 7
దురాని సి. పారిస్ బి. స్టెర్లింగ్	-14
సూర్తి నాట్ అవుట్	54
రుంజేకాం, సిస్టెర్లింగ్ బి.హాకిన్స్	-44
ఎక్స్‌ట్రాస్	4
మొత్తం	333

(దేశాయ్ రంజని బ్యాట్ చేయలేదు)

వికెట్ల పతనం:

1/3, 2/92, 3/143, 4/154, 5/175 6/210, 7/255, 8/333.

బౌలింగ్ వివరాలు;

కోహెన్	11/4/37/1
స్టెర్లింగ్	12/2/63/2
హాల్ ఉడ్	13/4/44/1
మాథ్యూస్	11/0/60/1
స్కార్లెట్	11/0/51/1
హాకిన్స్	15/3/74/2

జమైకా మొదటి ఇన్నింగ్స్- 35 (ఒక వికెట్టు నష్టానికి)

స్కోరు వివరాలు:

జాన్‌సన్: సి. సూర్తి బి.దేశాయ్	-13
రికార్డ్ బ్యాటింగ్	9
మిచెల్ బ్యాటింగ్	4
ఎక్స్‌ట్రాస్	9
మొత్తం	35

ఓటర్లకు కృతజ్ఞత

1. రానున్న అయిదేళ్ళలో మీకు ప్రాతినిధ్యం వహించేందుకు యిష్టమైన అభ్యర్థిని నిన్న మీదఎన్నుకొని, మీ బాధ్యతను తీర్చుకొన్నారు. అందుకు యివే మా కృతజ్ఞతలు.

2. మీ ఇంటిలో వాడుకకు కృష్ణా కాఫీపొడుగనే ఎన్నుకొని, మేలురకం నడుకను ఎవ్వరికీ సరఫరాచేసే బాధ్యతను పూర్తిగా మాకు వదిలెయ్యి వలసిందని మా ప్రార్థన.

శ్రీ కృష్ణ కాఫీవర్క్స్

రాష్ట్రపతిరోడ్. ఫోన్ : 74174, సికిందరాబాద్

తిరుగుబాటుదారులను తుడిచి పెట్టటానికి నేపాల్ సేన యత్నం

ఖాట్మండూ, ఫిబ్రవరి 25

ఉత్తర నేపాల్‌లోని కుంచా ప్రాంతంలో తిరుగుబాటుదారులను తుడిచి పెట్టడానికి నేపాల్ సైన్యం సంపూర్ణ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

ఉత్తర నేపాల్‌లోని కుంచా ప్రాంతంలో అనేక మంది తిరుగుబాటుదారులు పీఠం పెట్టుకుని ఉన్నారు

ఈ నెల మొదట్లో, దక్షిణ నేపాల్‌లోని భారతపూర్ ప్రాంతంపై దాడి జరిపిన కొందరు తిరుగుబాటుదారులు ఉత్తరానికి పలాయనం చిత్తగించారు.

డిసిలాడ్ రిక్రియేషన్ క్లబ్ వారు శిశు సంక్షేమంకోసం వెచ్చించడానికై నిలోఫర్ ఆస్పత్రికి విరాళమిచ్చిన 10001 రూపాయలను చెక్కురూపంలో చీఫ్ సెక్రటరీ శ్రీ పాయ్ ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ ఎ కృష్ణస్వామికి అందజేస్తున్న దృశ్యం

పంచాంగం

సోమవారం

26-2-1962

శ్రీ ప్లవ నం॥ మాఘ బహుళ షష్ఠి ఉదయం 8-20 వరకు. విశాఖ రాత్రి 10-58 వరకు. వర్జ్యం రాత్రి 3-6 మొదలు 4-46 వరకు సప్తమి తిథి.

వ్యాపారస్తులకు - వెండి బంగారాలు తేజి, ప్రత్తి నూలు, నిలకడ, నూనె దినుసులు తేజి పసుపు, కొబ్బరి తేజి ధాన్యాలు అరిసాలు మరుకుగా ఉండును

రైతులకు జావులు త్రొవ్వుటకు గట్లు సవరించుటకు, ధాన్యాలు కొనుటకు. పశు వృద్ధికి మంచిది

మంచిపెద్దలు పరియాణాలకు, ఉద్యోగ వ్యాపారాల వృద్ధికి, ధన సహాయంకోరుటకు,వస్తువులు కొనుటకు, రాజకీయాలకు, స్థిరాస్తి పరిష్కారాలకు అగ్రిమెంట్లకు, నూతన ప్రారంభములకు మంచిది.

అదృష్ట సంఖ్యలు-8-3-0

ఆల్జీర్స్‌లో తీవ్ర సంఘర్షణాలు

20 మంది ముస్లిముల వధ: నగర వీధులలో ఫ్రెంచి దళాలు

ఆల్జీర్స్ ఫిబ్రవరి 25

ఆల్జీర్స్‌లో యూరోపియనులు జరిపిన తుపాకీకాల్పులలో ఇరవై మంది ముస్లిములు మరణించడంతో ఫ్రెంచిసేనలు, పోలీసులు సాయుధ మోటారులతో నగరం పశ్చిమ ప్రాంతాన్ని ఆక్రమించుకొన్నారు.

యూరోపియన్ కారుడ్రైవరును ఒక ముస్లిం కాల్చివేయడంతో, అతి వాదుల రహస్య సైనికస్థావరమైన బాబిలేడ్‌లో సరకం ప్రత్యక్షంగా తాండవిస్తున్నదని పరిస్థితులను స్వయంగా చూసినవారు చెబుతున్నారు యూరోపియనులు ఆ ముస్లింహంతకుని తుదముట్టించి, కనపడ్డ ప్రతి ముస్లింపై కాల్పులు సాగించారు.

నగరంలో ఉద్రిక్త పరిస్థితి భీకర రూపందాల్చింది. అధికారులు కర్ఫ్యూ విధించారుకూడా

సామర్లకోట-ఈరోడ్ జంటరైలు మార్గము

తృతీయ ప్రణాళికాంతములోగా పూర్తికాగలదట

హైదరాబాదు, ఫిబ్రవరి 25

ఈ రోజిక్కడ ఆంధ్ర వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ యస్. వెంకటరంగం మాట్లాడుతూ, మూడవ పంచవర్ష ప్రణాళిక ముగిసేలోగా సామర్లకోటనుండి ఈ రోడ్డు వరకు రెండవ రైలు మార్గము వేయుట పూర్తగునని చెప్పారు.

దక్షిణ రైల్వే జనరలు మేనేజరు శ్రీ సింగు మద్రాసులో జరిగిన వాణిజ్య మండలి సమావేశమున అధ్యక్షోపన్యాసమిస్తూ చెప్పారని శ్రీ వేంకటరంగం చెప్పారు.

ఆ సందర్భములో శ్రీ సింగు కుయిరవై అంశములతో కూడిన వరిపేను పేజీలుగల మెమోరాండమును సమర్పించారు. అందులో జాగర్లకొరత తనగూర్చి పార్సిళ్ళు పంపించుటలో జరుగుచున్న ఆలస్యమును గూర్చి విన్నవించినట్లుగా చెప్పారు.

శ్రీ సింగు ఆ సమావేశములో చెలకు బాలుగు వేల నుండి అయిదువేల వరకు దక్షిణ రైల్వే నుండి ఫిర్యాదులు వచ్చుచున్నట్లుగాను వానిని సాధ్యమైనంత తొందరగాను పరిష్కరించుచున్నట్లుగా చెప్పినట్లు తెలుస్తుంది.

ఓట్లు ఫలితాలు

అంచజేయటానికి తంతితపాలాశాఖ యేర్పాట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25

దేశం మొత్తంమీద యీనెల 25 నుండి వోట్ల లెక్కింపు ఫలితాలు తెలియజేయుటకుగాను తంతితపాలాశాఖవారు ప్రత్యేక నదుపాయాలనేర్పరచారు.

వార్తా పత్రికలు, వార్తా సంస్థలు, ఎంపికు కమిషనువారు వీలైనంత తొందరగా వోట్ల ఫలితాలు తెలియజేయుటకుగాను ప్రత్యేక నదుపాయాలుకలుగజేశారు. పెద్దపట్టణాలలో హెచ్చుటి కవ్వడు ఫోనుద్వారా వోట్ల ఫలితాలను తెలిసికొనుటకుగాను ప్రత్యేక వార్తా కేంద్రములనేర్పరచారు.

కరీంనగర్ అధికారి గృహంలో దోపిడి

కరీంనగర్, ఫిబ్రవరి 25

కరీంనగర్‌లోని ఒక అధికారి శ్రీ కె. వి. నరసింగరావు ఇంట్లో ఈ నెల 22 వ తేదీ రాత్రి ఇద్దరు దోపిడి గాండ్రు చొరబడి సుమారు 300 రూపాయల విలువచేసే వస్తువులను దొంగలించుక పోయారు.

శ్రీ నరసింగరావు, ఆయన భార్య ఇంట్లో నిదురిస్తుండగనే ఈ సంఘటన జరిగింది.

దొంగలు పిస్టలును, కత్తిని చేతబట్టుకొని యింట్లో ప్రవేశించారు. మత్తు మందును నరసింగరావు భార్యకు వాసన చూపి నోటికి. చేతులకు గుడ్డకట్టి వేశారు. అరవడానికి ప్రయత్నిస్తే ఆమె భర్తను కాల్చివేస్తామని బెదరించారు.

ఆమె స్పృహతప్పగానే చేతులకు ఉన్న బంగారు గాజులను తీసుకొన్నారు. ఆమెవద్ద ఉన్న తాళం చెవులు కూడా లాగుకొని ట్రంకును తెరిచారు అందులో ఒక పాత చీర మాత్రం ఉండటం వల్ల ఆపెట్టెను వీధిలో పారవేసి పారిపోయారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఈ సంఘటన చుట్టుపట్ల ప్రజల్లో ఆందోళన కల్గించింది.

బ్యాలెట్ పెట్టెల ఏర్పాట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 25

బ్యాలట్ పెట్టెలను పోలింగ్ కేంద్రాల కన్నిటికి తగు కాలానికి సరఫరా చేసి, పోలింగు పూర్తిఅయిన వెనువెంటనే సురక్షితంగా వాటిని తిరిగి నియమిత స్థానానికి చేర్చటానికి సిద్ధత ఏర్పాట్లను చేయడంలో ఎలాంటి జాగ్రతలను తీసుకున్నారో నల్గొండ జిల్లాలోని కాలూకా కేంద్రమైన రామన్న పేటలో పత్రికా విలేకరులు స్వయంగా దర్శించిన విషయాన్ని మచ్చుగా పేర్కొనవచ్చు.

ఈ సరఫరా కేంద్రాలలో నిర్విరామంగా ఏర్పాటు చేస్తున్నారు.

రామన్న పేటలోని ఈ కార్యాలయం నుంచి వివిధ పోలింగు కేంద్రాలకు మార్గాలను, బ్యాలట్ పెట్టెలను తీసుకవెళ్ళే ట్రక్కులు సమయానికి బయలుదేరే ఎప్పటికి చేరవలసింది. మొదలగు వివరాలను తెలిపే పటాలను చార్టులను తగిలించారు ఇవన్నీ చూస్తే నూతనంగా ఒకబస్సుస్టాండును ఏర్పాటు చేశారా అన్నట్టు ఉంటుంది. ఇక్కడి నుంచి 8 మార్గాల ద్వారా ట్రక్కులు వివిధ ప్రదేశాలకు బయలుదేరుతాయి. కొన్ని ట్రక్కులు 75 మైళ్ళు ప్రయాణం చేసి సుమారు 12 పోలింగు కేంద్రాలకు బ్యాలెట్ పెట్టెలను సరఫరా చేసాయి ప్రతి ట్రక్కులోనూ మార్గాన్ని చూపేవారు ఒకరు, పోలీసు బందోబస్తు ఉంటుంది పోలింగు జరిగిన రెండురోజులలో వర్షం కురిసినా బ్యాలెట్ పెట్టెలను సకాలంలో చేర్చారని జిల్లాకలెక్టరు శ్రీ అల్లాయార్ ఖాన్ విలేకరులకు తెలిపారు.

అల్జీరియా ఘర్షణలలో 40 మంది మృతి

మరో 21 మందికి గాయాలు

ఆల్జీర్స్, ఫిబ్రవరి 25

అల్జీరియా అంతటా నిన్న జరిగిన సంఘర్షణలలో 40 మంది మరణించినట్టు మరో 21 మంది గాయపడినట్టు మిలిటరీ వర్గాల ద్వారా నేడు ఉదయం తెలిసింది.

ఈ సంఘర్షణలలో ఈ పాకులకాల్పులు చేతి బాంబుల ప్రయోగాలు విరివిగా జరిగినట్టు తెలుస్తున్నది

లాసా నుంచి లడఖ్ వైపుకు 30 చైనా టాంకుల యాత్ర

గాంగ్‌టాక్ (సిక్కిం,) ఫిబ్రవరి 25

చైనాలో తయారైన రష్యా సమూనా టాంకులు ముప్పై గత వారంలో టిబెట్ రాజధాని లాసానుంచి బయలుదేరినట్లు యిక్కడ నిన్న తెలిసింది. ఆ టాంకులు ఎక్కడికి వెళ్ళింది మాత్రం తెలియడం లేదు.

చైనా ఆక్రమించుకొన్నదని భారత దేశం ఫిర్యాదు చేసిన లడఖ్ ప్రాంతానికి ఆటాంకులను పంపినట్లు యిక్కడ భావిస్తున్నారు.

కృశ్చేవ్ లేఖకు బ్రిటిష్ ప్రధాని జవాబు

వచ్చేవారంలో పంపుతారట

లండన్, ఫిబ్రవరి 25

నిరాయుధీకరణ సమస్యపై రష్యా ప్రధాని నికిటా కృశ్చేవ్ నుంచి వచ్చిన లేఖకు వచ్చేవారంలో బ్రిటిష్ ప్రధాన మంత్రి హెరాల్డ్ మాక్మిలన్ జవాబు పంపగలరని అధికార వర్గాలు నిన్న యిక్కడ పేర్కొన్నాయి.

టర్కీలో 21 మంది అధికారుల బర్తరఫ్

అంకారా, ఫిబ్రవరి 25

12 మంది కర్నల్లతో సహా 21 మంది టర్కీ అధికారులను పెన్షన్లు ఇచ్చి బర్తరఫ్ చేసినట్టు నేటిరాత్రి రక్షణ శాఖ ప్రకటించింది. వీరిలో 4 గురు కర్నల్లను కస్టడీలోకి తీసుకొన్నారు.

దక్షిణ రొడీషియా ప్రధాని లండన్ ప్రయాణం

బ్రిటన్‌తో సంబంధాలు తిరిగి నెలకొల్పేందుకు ప్రయత్నం

సాలిస్బరీ, ఫిబ్రవరి 25

దక్షిణ రొడీషియా ప్రధాని సర్ ఎడ్గార్ వైహెడ్ నిన్న రాత్రి విమానంలో లండన్ వెళ్ళారు. బ్రిటన్ మంత్రులతో సంబంధాలను తిరిగి నెలకొల్పే విషయంలో తనకు విశ్వాసం ఉన్నట్లు బయలుదేరే ముందు ఆయన అన్నారు

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్‌తో సంభాషణలకు అంటూ ఏర్పాటు యేదీలేదని, సాధారణంగా ప్రధానిని కలసి కోవడం జరుగుతుందని ఎడ్గార్ చెప్పారు

రొడీషియా ఫెడరేషన్ ప్రధాన మంత్రి రాయ్ వెలన్‌స్కీ వచ్చేవారం లండన్ వెళ్ళేందుకు సన్నాహాలు చేస్తున్నారు

కామన్వెల్తు వ్యవహారాల మంత్రి డంకన్ శాండీస్‌తో దక్షిణ రొడీషియా రాజ్యాంగం గురించిన తన సంభాషణలు సంతృప్తికరంగా సాగినట్టు ఎడ్గార్ తెలియ చేశారు

ఇదివరలో ప్రకటించినట్టు ఐక్య రాజ్యసమితి సంఘం దక్షిణరొడీషియా రావడానికి అనుమతి నిరాకరింప బడుతుందని, ఈ సమస్యను పెడరల్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆయన చెప్పారు

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 25

పశ్చిమ గోదావరి జిల్లాలోని అన్ని శాసనసభా నియోజక వర్గములలో మూడవ సాధారణ యెన్నికలు నిన్నటితో ప్రశాంతంగా ముగిశాయి పోలింగుకు ముందు రెండురూరు, ఏంకల పూడి నియోజక వర్గములలో మాత్రము కొద్దిపాటి ఘర్షణలు జరిగాయి. రెనిన్యూ పోలీసు అధికార్లు తగు కట్టుదిట్టాల నేర్పరచి ప్రశాంతత నెలకొల్పారు.

జాబితాలో పేర్లులేని ఓటర్లు

సికిందరాబాద్, ఫిబ్రవరి 25

ఓటు చేయడానికి అసెంబ్లీ హాలులో పోలింగు కేంద్రానికి వెళ్లిన మారేడ్‌పల్లిపౌరులు సుమారు 300 మంది తమ పేర్లు ఓటర్ల జాబితాలో లేనందున నిరాశతో తిరిగివచ్చిన సంఘటన నేటిరాత్రి జరిగింది.

ప్రక్కనే ఉన్న పోలింగు బూతుకు సంబంధించిన జాబితాలో అయినా అర్హులవారాత్తు తమ పేర్లు ఉంటాయేమో అనే ఆశతో వారు వెళ్ళారు.

కాని ఆ జాబితాలోనూ తమ పేర్లు కనబడకపోవడం తిరిగి ఉండక్కడ వెళ్ళారు.

మారేడ్‌పల్లి ప్రాంతంలోని 8, 9, 10, నంబర్ల వీధులలోని సుమారు 76 కుటుంబాలకు సంబంధించిన ఓటర్లను జాబితాలో చేర్చలేదు. తమ పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చని ప్రముఖులలో కార్పొరేషన్ సభ్యుడు మరికొందరు శ్రీ వీరేశం, ప్రభుత్వాధికారులు, వ్యాపారులు ఉన్నారు.

భాగల్‌పూర్‌లో ఎన్నికల కొట్లాట

7 గురికి గాయాలు

భాగల్‌పూర్, ఫిబ్రవరి 25

ఇక్కడికి అలస్యముగా అందిన వార్తలను బట్టి కోల్‌గాంగ్ శాసన సభా నియోజక వర్గమునకు చెందిన ఘోమ అనే చోట యెన్నికల గలాటాలో కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన పదుగురు కార్యకర్తలకు కొద్దిపాటి గాయాలు తగిలాయి. దీనితో సంబంధమున్న పదుగురివ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

నిన్న సాయంత్రము సుల్తాన్‌గంజ్ శాసన సభా నియోజక వర్గము లారీని అళ్ళరు నగర్‌లో పోటీ చేయుచున్న ఒక అభ్యర్థికి చెందిన కార్యకర్తను కొట్టినందుకు గాను యిద్దరిని అరెస్టు చేశారు.

దర్భాంగ జిల్లాలోని సమస్తిపూర్ సబ్‌డివిజనులో చిన్న చిన్న సంఘర్షణలు జరిగినట్లు వార్త లందాయి. నయాగర్ కైలాసపూర్ అను చోట్ల కాంగ్రెసు స్వతంత్ర పార్టీలకు చెందిన కార్యకర్తల మధ్య కొన్ని సంఘర్షణలు జరిగాయి. వానికి సంబంధించిన అనేక మందిమీద పోలీసులు అరెస్టు వారంట్లు జారీచేశారు. కొంత మంది విద్యార్థులు ధర్మతపూర్ అనే గ్రామములో రౌడీ చర్యలు జరిపి, దొంగ ఓట్లు వేసినందుకు గాను పోలీసులు ఒకనిని అరెస్టు చేశారు

సమస్తిపూర్ సబ్‌డివిజనులోని భక్తియార్ పూర్ పోలింగు కేంద్రములో ఒక యెన్నికల యేజెంటును బలవంతముగా తొలగించినందువలన రెండు గ్రూపుల మధ్య జరిగిన పెద్ద సంఘర్షణను సంచారక పోలీసు దళం తక్షణ చర్యవలన ఆగి పోయినట్లు వార్త.

దేశంలో సహ విద్యా కళాశాలల ఆవశ్యకత

శ్రీ గోవిందరాజులునాయుడు ప్రసంగం

మధురై, ఫిబ్రవరి 25

నేటి రాత్రి యిచ్చట తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీయస్. గోవిందరాజులు నాయుడు మాట్లాడుతూ దేశములో బహు విద్య కళాశాలల ఆవశ్యకతను గూర్చి నొక్కి చెప్పారు.

ఇక్కడున్న ఒక స్త్రీల కళాశాల పదు నాల్గవ వార్షికోత్సవ సమయమున విద్యార్థినులకు నుద్దేశించి ప్రసంగిస్తూ స్త్రీల కళాశాలలు బాలుర కళాశాలల కన్న చాలా అభివృద్ధిలో నున్నట్లు చెప్పారు.కొన్ని బాలుర కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతూ పోతూంటే చాలా స్త్రీల కళాశాలల్లో విద్యార్థినుల సంఖ్య పెరుగుతూ వున్నట్టు చెప్పారు

ఉపాధ్యాయుల నుద్దేశించి మాట్లాడుతూ, వారునిస్వార్థ సేవకులై, యితరులకు మార్గదర్శకులై ఉండాలని చెప్పారు.

ఆల్‌బర్ట్‌విల్‌కు కాంగో సేనల తరలింపు

కటాంగా దాడి ప్రమాదం ఎదుర్కొనే నిమిత్తం—

లియోపాల్డ్‌విల్, ఫిబ్రవరి 25

కటాంగా సైనికులు చెస్తారని అనుమానిస్తున్న దాడిని ఎదుర్కోడానికి ఉత్తర కటాంగాలోని ఆల్బర్ట్‌విల్‌కు కాంగో జాతీయ సైనిక దళాలను విమానాలలో చేరవేస్తున్నట్లు సమితి ప్రతినిధి నిన్న యిక్కడ తెలియచేశారు

కాసై రాష్ట్రంలోని లులువాబర్గ్ నుంచి సైనిక దళాలను కాంగోలీస్ విమానాలలో ఆల్బర్ట్‌విల్‌కు పంపుతున్నట్లు ఆయన చెప్పారు

కటాంగా సైనికులు కటాంగాలో ఉత్తర దివరసున్న కాంగోలో పట్టణం స్వాధీనం చేసుకొని, ఆల్బర్ట్‌విల్‌కు పన్నెండు మైళ్ళ దూరంలోకి వచ్చినట్లు ఎలిజబెత్‌విల్ నుంచి యిక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నాయి

ఆల్బర్ట్‌విల్‌లో ఇదివరకే సమితి సేనలకు చెందిన భారత దళాలు, కాంగో జాతీయ సైనిక దళాలు ఉన్నట్లు కూడా ఆ ప్రతినిధి తెలియచేశారు

కాంగో కేంద్ర ప్రభుత్వం ఉప ప్రధాని జేసస్ సెంబ్యా మాత్రి ప్రాయంగా ఆల్బర్ట్‌విల్ పరిపాలన నిర్వహిస్తున్నారు.

జుపుల్లాఖాన్ న్యూయార్కు ప్రయాణం

కాశ్మీర్‌పై తిరిగి చర్చకు పాకిస్తాన్ ప్రయత్నం

కరాచి, ఫిబ్రవరి 25

ఐక్యరాజ్య సమితిలో పాకిస్తాన్ శాశ్వత ప్రతినిధి మహమ్మద్ జఫుల్లా ఖాన్ నిన్న రాత్రి న్యూయార్కు వెళ్ళారు.

కాశ్మీర్ విషయమై పాకిస్తాన్ భద్రతా మండలిలో తీసుకోవలసిన చర్యలగురించి ఆయన ఇక్కడ చర్చించారు.

కాశ్మీర్‌పై ఇండియాతో ఏర్పడ్డ వివాదం చర్చించేందుకుగాను మార్చి నెల మధ్యకాలంలో భద్రతా మండలి సమావేశం ఏర్పాటు చేయాలని కోరేందుకు పాకిస్తాన్ నిర్ణయించినట్లు విదేశ వ్యవహారాల కార్యదర్శి యస్. కె. దేహ్‌లావి గత గురువారం ప్రకటించారు.

ఎన్నికల ఉపాధ్యాయులు

బాధ్యత తెలిసిన వృద్ధురాలు

సికిందరాబాద్, ఫిబ్రవరి 25

ఎవరికి ఓటుచేయాలనేవిషయం తనకు తెలుసునని ఎవ్వరూ చెప్పనక్కర్లేదని నేడు సికిందరాబాద్‌లో ఒక బూతులో ఓటుచేయడానికివచ్చిన 82 సంవత్సరాల వృద్ధురాలు ఒక పార్టీకార్యకర్తలకు ఘాటుగా సమాధానంచెప్పింది.

ఆ కార్యకర్తలు ఫలానా అభ్యర్థికి ఓటుచేయవలసిందిగా ఆ వృద్ధురాలిని కోరారు. "నా బాధ్యతనాకు తెలుసు. ఎవరూ శోకం కలుగజేసుకోకండి" అని అవృద్ధురాలుఘాటుగాసమాధానంచెప్పి ఓటుచేయడానికి వెళ్ళింది.

హైదరాబాద్, ఫిబ్రవరి 25

ముషీరాబాద్ ప్రాంతంలో నిన్న ఉదయం గడ్డిని మోసుకువెడుతున్న ఎద్దులబండి ఒకటి పాకిపంగా కాలిపోయింది.

వ్యోమగామి భూప్రదక్షిణవిశేషాలు

మొట్టమొదటి అమెరికన్ వ్యోమగామి విజయవంతంగా భూ ప్రదక్షిణ చేసి రావడమనేది అమోఘంగా జరిగిన అనేక ప్రయత్నాల ఫలితం.

గంట ఆకారంలో ఉండి, ఒక టన్ను బరువుండి, రెక్కలులేని మందసంలో కూర్చొని ఈ వ్యోమగామి భూ ప్రదక్షిణ చేసివచ్చాడు. అనేక క్యూనిక్షేషన్ ఏర్పాటులవల్ల ఆయన గమనాన్ని భూగోళం చుట్టూఉన్న 15 స్టేషనులు పరిశీలించాయి. ఈ స్టేషన్లు ఉత్తర అమెరికా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా ఖండాలలోనూ, అట్లాంటిక్, ఇండియన్, పసిఫిక్ సముద్రాలలోనూ ఏర్పాటు చేయబడ్డాయి. రేడియోలు, రాడార్‌లు. టెలిఫోన్‌లు, టెలిటైపులు మొదలైన వాటి సహాయంతో ఈ వ్యోమగామి అంతరిక్షంలో ఏ క్షణంలో ఎక్కడున్నాడో, ఏ పరిస్థితిలో ఉన్నాడో ప్రపంచంలో అందరూ తెలుసుకొంటూ వచ్చారు.

భూ ప్రదక్షిణ చేస్తున్న వ్యోమగామినుంచి వచ్చిన సంకేతాలను ఒక రేడియో స్టేషనులో ఉన్న వైద్యుడు గ్రహించి, వ్యోమగామి యొక్క హృదయ స్పందనం, ఉచ్ఛ్వాస నిశ్వాసాలు, రక్తప్రసారం, శరీరం. టెంపరేచరు మొదలైన వాటిని ఏక కాలంలోనే పరీక్ష చేశాడు

అదే విధంగా ఆ స్టేషనులోని ఇంజనీర్లు భూ ప్రదక్షిణకు సంబంధించిన టెక్నికల్ విషయాలను పరిశీలించారు.

మూడు సంవత్సరాల క్రిందటనైతే ఆ అంతరిక్షవాహనమూలేదు, దానిని నడిపే సుశిక్షిత వ్యోమగాములూ లేరు, వ్యోమగాములను పంపి పరిశోధనలు జరిపే నిమిత్తం ఏర్పాటు చేయబడిన ట్రాకింగు స్టేషనులూలేవు. నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) అనే ఒక నూతన సంస్థ ఏర్పాటైన తరువాత మెర్క్యురీ ప్రాజెక్టు అమలులోకి వచ్చింది

అంతరిక్ష వాహనంలో ఉండే ముఖ్య విషయాలు ఇవి నిట్ట నిటారుగా ఉండి మందసాన్ని రాకెట్ నుంచి విడగొట్టే సాధనం, మందసంతిరిగి వాతావరణంలో ప్రవేశించేటప్పుడు దానివేగాన్ని తగ్గించడానికి ఉపయోగించే రెట్రో రాకెట్లు, మందసం తిరిగివచ్చేటప్పుడు వాతావరణం రాపిడికి అది మండి పోకుండా కాపాడే దట్టమైన పొడుగు వెంట్రుకలు.

అంతరిక్ష వాహనం పూర్వ రేఖలను తయారు చేస్తున్న కాలంలోనే. దానిలో అమర్చనవలసిన ఉన్న అనేక ఇతర సున్నిత పరికరాలను తయారు చేశారు ఉదాహరణకు. అంతరిక్షంలో ఉండే దుర్భర పరిస్థితులకు తగినట్టు వ్యోమగామి దుస్తులు తయారు చెయ్యటానికి అందుకోసం, అల్యూమినం కలిసిన సైలాన్‌తో ఒక తేలిక సూటు తయారు చేశారు. పొరపాటున మందసంలో వాతావరణం పెచ్చి పోకే కూడా ఈ సూటు వల్ల వ్యోమగామికి ఎటువంటి ప్రమాదం ఉండదు, అంతగట్టి సూటు అయినప్పటికీ వ్యోమగామి కదలికలకు సులువుగా కదల్చడానికి వీలైనంత సున్నితంగా ఉంటుంది.

మెర్క్యురీ ప్రాజెక్టు ప్రారంభం కాగానే నాసా అధికారులు ఏడుగురు కాకలు తీరిన వైమానికులను ఎన్నిక చేశారు. గత 82 నెలలుగా వీరికి మెర్క్యురీ మందసానికి సారథ్యం వహించగల శిక్షణ నిచ్చారు. ఈ ఏడుగురూ వైమానికులు మాత్రమే కాక ఇంజనీర్లు కూడా. అయినప్పటికి అంతరిక్ష శాస్త్ర సంబంధం గల వైద్యం. ఖగోళం, ఉల్కలు, మొదలైన శాస్త్రాదులలో కూడా వీరికి శిక్షణ నిచ్చారు.

అంతరిక్షంలో ఉండగల వాతావరణాన్ని లేబరేటరీలలో సాధ్యమైనంత వరకు సృష్టించి, దానిలో ఈ వైమానికులకు తరిఫీదు ఇచ్చారు. గిర్రున తిరిగే చక్రపు పెట్టెలలో వైమానికులను కూర్చోపెట్టి మహావేగంతో ఆ చక్రాలను త్రిప్పేవారు. రాకెట్ అంతరిక్షంలోకి వెళ్ళేటప్పుడు ఎలా ఉంటుందో ఈ పెట్టెలలో కూర్చొని తిరుగుతుంటే అలాగే ఉంటుంది. అతివేగంగా వెళ్ళే విమానాలలో కూర్చొని చటుక్కున భారతరహిత స్థితి కల్పించుకొనేవారు. ఈ విధంగా పలురకాల పరిస్థితులను గురించి వీరు అనుభవం పొందారు.

మొత్తం 19 సార్లు జరిగిన ప్రయోగాల వల్ల ఈ వైమానికులు పొందిన శిక్షణ చక్కగా ఉన్నదని తేలింది. వీటన్నింటిలో ముఖ్యమైన అనుభవాలేమిటంటే, వ్యోమగాములు అలెక్ బి. షెపర్డ్, వర్జిల్ గ్రిసమ్‌లు ఆకాశంలోకి వెళ్ళి వచ్చినప్పుడు కలిగినటువంటివి.

మెర్క్యురీ కార్యక్రమాన్ని అనుసరించి వ్యోమగామి విజయవంతంగా భూప్రదక్షిణ చేసి రావడమే పరమావధి కాదు. అది మరొక ప్రయత్నానికి విఘ్నేశ్వర పూజ. అంతరిక్ష వాహనం, దానిలో వెళ్ళే వ్యోమగాములు మళ్ళా మళ్ళా భూప్రదక్షిణ చేస్తుంటారు

వ్యోమగామి భూప్రదక్షిణానంతరం అంతరిక్ష పరిశోధనలలో అమెరికా ఇంకా ముందడుగు వేస్తుంది. ఉదాహరణకు, 1962 లో వ్యక్తి రెండు సెలల కొకసారి ఒక వ్యోమగామి భూప్రదక్షిణ చేస్తుంటారు. ప్రతిసారి భూమిని ఒక్కొక్కడు 18 సార్లు చుట్టి రావడంగాని, 24 గంటలు ప్రదక్షిణ చేస్తూండడంగాని జరుగుతుంది.

ఆ తరువాత 'అపోలో' అంతరిక్ష వాహనాన్ని పంపుతారు. దానిలో ముగ్గురు వ్యోమగాములుంటారు. అపోలో ప్రాజెక్టులో ఏ. బి. సి. అనే మూడు దశలున్నాయి.

అట్లాస్ రాకెట్ కంటే అనేకరెట్లు శక్తిమంతమైన శాటర్న్ రాకెట్ శాటూకు ఎనిమిది ఇంజన్లపైన ఉండే "అపోలో-ఏ" అనే మందసంలోని వ్యోమగాములు ఒక వారంరోజుల పాటు భూప్రదక్షిణ చేస్తారు. 1964 లో జరుగుతుంది. ఆ తర్వాత "అపోలో-బి" అనే మందసంలో కొందరు వ్యోమగాములు ఇది 1965లో చంద్రమండలానికి వెడతారు. వారు దానిలో కొన్ని ప్రాంతాలను ఎన్నిక చేస్తారు. ఆ తరువాత "అపోలో-సి" అనే మందసంలో ఎక్కి మరికొందరువ్యోమగాములు చంద్రమండలంలోని ఆ ప్రాంతాలలో దిగుతారు.

మెర్క్యురీ కార్యక్రమంలో కొత్తగా తెలియవచ్చే అనేక ఇంజనీరింగు విషయాలు, పద్ధతులు అపోలో ప్రాజెక్టులో అమలుజరుపుతారు. ఉదాహరణకు రాకెట్ ప్రయోగంజరిగే సమయంలో ప్రమాదం జరిగినప్పుడుగాని, లేదా రాకెట్ పైకిలేచిన కొలదినిమిషాలకు ప్రమాదం జరిగినప్పుడుగాని వ్యోమగామి ఉన్న మందసాన్ని వెంటనే ప్రక్కకు త్రోసివేసే ఏర్పాటును అపోలో మందసాలకుకూడా ఏర్పాటు చేస్తారు.

మందసం తిరిగి వాతావరణంలో ప్రవేశించే విషముఘడియలో అది సురక్షితంగా ఉండేటందుకు మెర్క్యురీ మందసాన్ని ఏ ఆకారంలో రూపొందించారో అపోలో మందసాలకుకూడా అటువంటి ఆకారంలో తయారుచేయాలని ఆలోచిస్తున్నారు. మెర్క్యురీ మందసం వాతావరణంలో ప్రవేశించేప్పుడు దాని మొన క్రిందివైపు తిరుగుతుంది. అలాగే అపోలో మందసం మొనకూడా క్రిందివైపు తిరిగి వాతావరణంలో ప్రవేశిస్తుంది.

అపోలో మందసాలలో ఎక్కేవ్యోమగాములకుర్చీలనుకూడా వారి వారి సైజులకు, వంపులకు తగ్గట్టు తయారు చెస్తారు.

మెర్క్యురీ మందసాలకై జరిగిన వ్యోమగాముల దుస్తుల డిజైన్లు, లోపలి కంట్రోలు ఏర్పాట్లు, స్టీరింగు కోసం పెట్టే రియాక్షన్ జెట్‌లు మొదలైనవన్నికూడా అపోలోమందసాలలో ఉంటాయి.

బహుశా మెర్క్యురీ కార్యక్రమానంతరం పిటన్నింటికంటేకూడా మిక్కిలి ఉపయోగంగా ఉండే విషయం అనుభవజ్ఞులైన మెర్క్యురీ వ్యోమగాములే అపోలో మందసాలలో వెళ్ళనుండడం ఈ వ్యోమగాములు శాశ్వతం తీరినవారు.

అందుచేత 1965 ప్రాంతంలో ఈ వ్యోమగాములు ఆదరిమిలా వచ్చే నూతన వ్యోమగాములకు నాయకులవుతారు.

ఇండియా పర్యటనకు అయూబ్ సంసిద్ధత

కరాచి, ఫిబ్రవరి 25

తాను భారతదేశం సందర్శించడంవల్ల ప్రయోజనకరమైన ఫలితాలు ఒనకూడే పక్షంలో తాను ఇండియా పర్యటించి కాశ్మీర్ సమస్యపై ప్రధాని నెహ్రూతో చర్చించడానికి తాను సుముఖుడనే నని పాకిస్తాన్ అధ్యక్షుడు నేడిక్కడ తెలియజేశారు.

మూడు రోజుల పర్యటనపై నేడు సుక్కూరు వచ్చిన అయూబ్ పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు

ఇండియా సందర్శించ మని ఇంత వరకూ తనకెట్టి ఆహ్వానమూ చేరలేదని అయితే అపరిష్కృతమైన సమస్యల పరిష్కారానికి సహకరించి దానివల్ల ప్రయోజనకరమైన ఫలితాలు వసగూడతాయనే హామీ ఉండే పక్షంలో భారతదేశ పర్యటించడానికి తాను సంసిద్ధుడనే నని విలేకరులు అడిగిన ప్రశ్నకు అయూబ్ సమాధానమిచ్చారు

వెంజులా తీర ప్రాంతంలో విమాన ప్రమాదం

—*—

22మంది మరణం

కోర్ కాస్ ఫిబ్రవరి 25

వెంజులా తీరప్రాంతంలోని ఎయం కాస్ పోర్ట్ల మర్ విమానాశ్రయంలో దిగుతుండగా ఎయిర్ పైమానికశాఖకు చెందిన విమానమొకటి నేడు ప్రమాదానికి గురైంది

ఈ దుస్సంఘటనలో ముగ్గురు పైమానికులు 19మంది ప్రయాణికులతో సహా మొత్తం 22మంది మరణించారు

—*—

ఆత్మకూరు పంచాయితి సమితి అధ్యక్షుని దుర్మరణం

వరంగల్, ఫిబ్రవరి 25

పూర్వాపేట - జనగామ్ రోడ్డు పై విన్న జరిగిన కారుప్రమాదంలో బలమైన గాయాలుతగిలి ఇక్కడ మహాత్మాగాంధీ స్మారక ఆస్పత్రిలో చేర్పబడ్డ ఆత్మకూరు బ్లాకు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ టి. శీతారామారావు గతరాత్రి మరణించారు,

నగరంలో తైలవర్ణ చిత్రప్రదర్శన

హైదరాబాదు, ఫిబ్రవరి 25

ప్రఖ్యాత అమెరికా చిత్రకారిణి శ్రీమతి జీమా దేల్ బియర్స్ రచించిన తైలవర్ణ చిత్రాలప్రదర్శనను సిన్న పబ్లిక్ గార్డెన్స్‌లోని అజంతా పెవిలియన్‌లో ప్రారంభమైనది,

అమెరికా సమాచార గ్రంథాలయ పారసంబంధాల శాఖాధికారి కాన్ స్టంటైన్ శ వాలస్ ఈ ప్రదర్శనాన్ని ప్రారంభించారు.

హైదరాబాదు ఆర్ట్ సొసైటి ఈ ప్రదర్శనను ఏర్పాటుచేసింది.

శ్రీమతి బియర్స్ ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఫుల్ బ్రైట్ ప్రొఫెసర్ డాక్టర్ జార్జ్ బియర్స్ సతీమణి ఆమె లోగడరచించిన తైలవర్ణచిత్రాలు వివిధ దేశాలలోను ప్రశంసలు పొందాయి,

ఆర్ట్ సొసైటి అధ్యక్షుడు శ్రీ ఎల్. ఎన్ గుప్త సదస్సులకు స్వాగతం పలికారు. సహాయకార్యదర్శి శ్రీ మధుసూదనరావు శ్రీమతి బియర్స్‌ను పరిచయంచేశారు.

ఈ ప్రదర్శన మార్చినెల 8 వ తేదీ వరకు జరుగుతుంది. ప్రదర్శనకాలం ఉదయం 10 గం॥ నుంచి 12 గం॥ వరకు సాయంత్రం గం॥ 4 నుంచి, 7 గంటల వరకు.

పాటియాలాలో జనసంఘం అభ్యర్థుల అరెస్టు

పాటియాలా, ఫిబ్రవరి 25

పాటియాల నుంచి, లోకసభ, అసెంబ్లీ స్థానాలకు పోటీచేస్తున్న జనసంఘం అభ్యర్థులు శ్రీ బన్సీలాల్, శ్రీ తేజ్ రామ్‌లను, మరి ఇరువురు జనసంఘం కార్యకర్తలను, శాంతిభద్రతలకు భయంకరంగా ప్రవర్తించినందుకు గాను నేడు అరెస్టు చేశారు.

కైరాన్ గెలిచినట్టు అనధికార వార్త

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ గెలుపొందినట్టుగా చండిగఢ్ నుంచి వచ్చినాయి. అనధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

శ్రీ కల్లూరి చంద్రమౌళి ఎన్నిక

వేమూరు అసెంబ్లీ నియోజక వర్గం నుండి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ, ధర్మాదాయ శాఖా మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి (కాం) ఎన్నికయారు.

పంజాబ్‌లో ఇద్దరు అకాలీలు, ఒక కాంగ్రెస్, ఒకసోషలిస్టు అభ్యర్థుల ఎన్నిక

చండీఘర్, ఫిబ్రవరి 25

మొట్టమొదట ప్రకటింపబడిన రాష్ట్ర శాసనసభ నియోజకవర్గాల మూడింట ఫలితాలప్రకారం కాంగ్రెస్‌కు ఒకటి అకాలీలకు రెండుస్థానాలు లభించాయి.

లూధియానా నగర నియోజక వర్గంలో జనసంఘ శాసనసభ్యుడు లజపతిరాయను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి దీననాథ్ అగర్వాల్ గెలుపొందారు. జగరాన్ నియోజకవర్గంనుండి పోటీచేసిన శాసన సభ్యురాలు హోర్ ప్రకాశ్ కౌర్ ను ఓడించి అకాలీసభ్యుడు సర్దార్ లక్ష్మణ్ సింగ్ గెలుపొందాడు.

లూధియానా దక్షిణ నియోజక వర్గంనుండి పోటీచేసిన కాంగ్రెస్ శాసన సభ్యుడు దయాల్ సింగ్‌ను ఓడించి సర్దార్ పంచేరీసింగ్ అను అకాలీ సభ్యుడు గెలుపొందాడు

టొహానా శాసనసభ నియోజక వర్గంనుండి పంజాబ్ పబ్లిక్ వర్క్స్ మంత్రి చౌదర్ సురజ్‌మల్‌ను ఓడించి సోషలిస్టు అభ్యర్థి చౌదర్ మన్‌ఫూల్ సింగ్ గెలుపొందాడు.

మార్చి 11 న నూతన మంత్రివర్గ ప్రమాణ స్వీకారం

హైదరాబాదు. ఫిబ్రవరి 25

నూతనంగా ఏర్పడనున్న శాసనసభ కాంగ్రెస్ పార్టీ మార్చి 10 వ తేదిన సమావేశం కానున్నది.

ఆ మరురోజే మంత్రివర్గ ప్రమాణ స్వీకారం గూడా జరుగుతుంది.

నగరానికి సంజీవరెడ్డిరాక వెంటనే ఢిల్లీకి పయనం

హైదరాబాద్, ఫిబ్రవరి 25

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి నేడు కర్నూలునుంచి ఇక్కడికి వచ్చి, కొద్దిసేపు ఇక్కడఆగి, ఢిల్లీకి విమానంలో వెళ్లారు. మార్చి 10వతేదిన అయన హైదరాబాదుకు తిరిగివస్తారు

ఎన్నికల ఫలితాలు

(1వ పేజీ తరువాయి)

సూర్యాపేటలో కమ్యూనిస్టు అభ్యర్థి విజయం

సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రస్తుత శాసన సభ్యుడు శ్రీ యు. మల్యాద్రి (కమ్యూ) గెలుపొందారు.

వివరాలు:

మొత్తం ఓటర్ల సంఖ్య:	66,885
పోలయినవి:	46,478
ఉప్పల మల్యాద్రి(కమ్యూ):	24,028
ఎడ్ల గోపయ్య (కాం) :	20,915
చెల్లని ఓట్లు :	1580

పాతపట్నంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

పాతపట్నం నియోజక వర్గంనుండి కాంగ్రెస్ శాసనసభ్యుడు శ్రీ లజ్జాదాస్ ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు —	57185
పోలైన ఓట్లు —	35883
యల్. లక్ష్మణదాసు(కాం) —	16527
సంపతిరావు లక్ష్మీపతి(స్వ.పా)—	9714
దోరవు గోవిందరాజులు —	7985
చెల్లని వోట్లు —	1667

ఒంగోలులో స్వతంత్ర అభ్యర్థి గెలుపు

ఒంగోలు నియోజక వర్గంనుంచి స్వతంత్ర అభ్యర్థి శ్రీ బి.వి. నారాయణగారు అసెంబ్లీకి ఎన్నికైనారు.

శ్రీ నారాయణకు 24506 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రొండా నారపరెడ్డికి 18419 ఓట్లు జనసంఘం అభ్యర్థికి 1616 ఓట్లు లభించినవని శ్రీ నారాయణకానా స్థానాన్ని నిలుపుకొన్నారు.

నేరెళ్ళలో కాంగ్రెస్ విజయం

నేరెళ్ళ (షెడ్యూల్డు కులాల) నియోజక వర్గంనుంచి శ్రీ వి. జానకిరాం (కాం) గెలుపొందాడు.

వివరాలు:

నియోజకవర్గం: నేరెళ్ళ (షె.కు)	
మొత్తం ఓటర్ల సంఖ్య :	60,694
పోలయిన ఓట్ల సంఖ్య:	28068
బంధారి జానకిరాం (కాం):	16,359
కర్రెల్ల నరసయ్య (కమ్యూ):	8,164
ఆకునూరి కొండయ్య (స్వ.పా)	1948
చెల్లని ఓట్లు:	1597

గజపతి నగరంలో కాంగ్రెస్ గెలుపు

గజపతినగరంలో అసెంబ్లీ నియోజక వర్గంనుంచి ప్రస్తుత శాసన సభ్యుడు శ్రీ టి. సన్యాసి నాయుడు (కాం) గెలుపొందారు.

వివరాలు: నియోజకవర్గం: గజపతి నగరం మొత్తం ఓటర్ల సంఖ్య 52,650

మొత్తం పోలయిన ఓట్లు:	31,308
శ్రీ టడ్డి సన్యాసినాయుడు(కాం)	20,182
శ్రీ సిరిపురపు జగన్నాథం నాయుడు (స్వ పా)	9709
చెల్లని ఓట్లు	1412

పెంటపాడులో కాంగ్రెస్ విజయం

పెంటపాడు అసెంబ్లీ నియోజక వర్గం నుంచి ప్రస్తుత శాసనసభ్యుడు శ్రీ పి. హెచ్. పి. మూర్తిరాజు గెలుపొందారు.

వివరాలు:

మొత్తం వోటర్ల సంఖ్య	72,668
పోలయినవి,	55,345
శ్రీ పి. హెచ్. పి మూర్తిరాజు (కాం),	35.646
శ్రీ కోడే వెంకటరావు (స్వ)	18,604
చెల్లనిఓట్లు:	1095

మంథనిలో కాంగ్రెసు గెలుపు

మంథని అసెంబ్లీ నియోజక వర్గం నుంచి ప్రస్తుత కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. వి. నరసింహారావు ఎన్నికయారు.

సదాశివపేటలో కాంగ్రెస్ అభ్యర్థి విజయం

సదాశివపేట (షె.కు) అసెంబ్లీ నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పి. శాంతనరసింహ, ప్రస్తుత శాసన సభ్యుడైన రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిపై విజయం సాధించారు.

షాద్‌నగర్‌లో కాంగ్రెస్ విజయం

మహబూబ్‌నగర్ జిల్లా, షాద్‌నగర్ అసెంబ్లీ నియోజక వర్గంనుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ దామోదరరెడ్డి విజయం సాధించారు.

మదనపల్లిలో కమ్యూనిస్టు అభ్యర్థి విజయం

మదనపల్లి నియోజకవర్గంనుంచి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కొడ్డ శీతారామయ్య రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైనారు.

కమ్యూనిస్టు అభ్యర్థికి 17857 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జయరామరెడ్డికి 11891 ఓట్లు, స్వతంత్రపార్టీ అభ్యర్థికి 4709 ఓట్లు లభించాయి.

చింతల పూడిలో కాంగ్రెసు అభ్యర్థి గెలుపు

చింతలపూడి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఆర్. ఏసుపాదం గెలుపొందారు. శ్రీ ఏసు పాదానికి 22881 వోట్లు లభించగా కమ్యూనిస్టు అభ్యర్థికి 19878 వోట్లు, స్వతంత్ర అభ్యర్థికి 1727.స్వతంత్రపార్టి అభ్యర్థిన్ని 956 వోట్లు లభించాయి. ఈ స్థానానికి కాంగ్రెస్ నిలుపుకొన్నది.

ఖమ్మంలో కమ్యూనిస్టు అభ్యర్థి విజయం

ఖమ్మం నియోజకవర్గంనుంచి అసెంబ్లీకి పోటీచేసే కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ యస్. ప్రసాదరావు గెలుపొందారు.

ఓట్ల వివరాలు: నియోజక వర్గం

ఖమ్మం మొత్తం ఓటర్లు:	64,785
పోలయినవి:	47,164
శ్రీ నల్లమల ప్రసాదరావు (కమ్యూ)	28,394
పరసా శ్రీనివాసరావు (కాం)	16,732
యస్. నరసింహమూర్తి (స్వ)	685
చెల్లని ఓట్లు:	1253

భువనగిరిలో కమ్యూనిస్టు అభ్యర్థి గెలుపు

భువనగిరి నియోజక వర్గంనుంచి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఎ. రామచంద్రారెడ్డి రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైనారు.

42,297 ఓట్లు పోల్ కాగా కమ్యూనిస్టు అభ్యర్థికి 20,200 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థికి 15,916 ఓట్లు లభించాయి. కమ్యూనిస్టుపార్టీ ఈ స్థానాన్ని నిలుపుకొన్నది.

పేపంజేరిలో స్వతంత్ర అభ్యర్థి గెలుపు

పేపంజేరి నియోజకవర్గంనుంచి స్వతంత్ర అభ్యర్థి శ్రీ జి. ఎస్. పట్టాభిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి యస్.పి.చెంగల్‌రాయ నాయుడపై గెలుపు సాధించి రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైనారు. కాంగ్రెస్ ఈ స్థానాన్ని కోల్పోయినది,

చల్లపల్లిరాజా గెలుపు

అవనిగడ్డ నియోజక వర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వై.యస్. శివరాం ప్రసాద్ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైనారు.

కాంగ్రెసు అభ్యర్థికి 29804 వోట్లు, కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ సంకా బుచ్చికోటయ్యకు 26311 వోట్లు జనసంఘం అభ్యర్థికి 2469 వోట్లు లభించినవి.

మఖతీలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

మెదక్ జిల్లామఖతీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జె. రామచంద్రరావు రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైనారు. కాంగ్రెస్ అభ్యర్థి 18495 ఓట్ల మెజారిటీ ప్రత్యర్థి అయిన స్వతంత్ర అభ్యర్థిపై గెలుపొందారు. ఈ నియోజక వర్గంలో కాంగ్రెస్ క్రితం పారికూడా గెలిచినది.

సంగారెడ్డిలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

సంగారెడ్డి నియోజకవర్గం నుంచి శ్రీ పి. రామచంద్రారెడ్డి 13364 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఆయనతో పోటీచేసిన కమ్యూనిస్టు, స్వతంత్ర అభ్యర్థు లిరువురు ఓడిపోయారు. ఆ స్థానాన్ని కాంగ్రెస్ నిలుపుకొన్నది.

కోరూరులో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి

హైద్రాబాద్, ఫిబ్రవరి 25

కోరూరు శాసనసభ నియోజకవర్గం నుంచి స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ యస్. పెంచలయ్య ఎన్నికయినారు. మొత్తం వోట్లు 61,248, పోలైన ఓట్లు 28,395

యస్. పెంచలయ్య (స్వ)	10,185
పాలవెంకట సుబ్బయ్య (కాం)	8116
రామమూర్తి (స్వ)	2001
యండ్రపల్లి పెంచలయ్య (స్వ)	2599
యం, నరసయ్య	1510
చెల్లని వోట్లు	1184

అందోల్‌లో కాంగ్రెసు అభ్యర్థి గెలుపు

అందోల్ నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మతి యస్. యల్, దేవి. స్వతంత్ర అభ్యర్థి శ్రీ బసవమానయ్యను ఓడించి రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైనారు.

కాంగ్రెసు అభ్యర్థికి 25976 ఓట్లు రాగా స్వతంత్ర అభ్యర్థికి 6991 ఓట్లు వచ్చినవి.

పార్టీలబలాలు

ఆదివారం అర్ధరాత్రి

పశ్చిమబెంగాల్

మొత్తం అసెంబ్లీస్థానాలు, 252 ప్రకటించిన ఫలితాలు, 24 కాంగ్రెస్ 15 కమ్యూనిస్టు, 3 ఆర్. యస్. పి. 1 లోక్ సేవక సంఘ: 1స్వతంత్రులు, 4

కంకిపాడులో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

కంకిపాడు నియోజక వర్గంనుంచి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సి. హెచ్. రామకోటయ్య రాష్ట్రఅసెంబ్లీకి ఎన్నికైనారు. కాంగ్రెస్అభ్యర్థికి 29092 ఓట్లురాగా, కమ్యూనిస్టు అభ్యర్థికి 22008 ఓట్లు వచ్చినవి. స్వతంత్ర పార్టి అభ్యర్థికి 22892 ఓట్లు మాత్రమే లభించాయి. కాంగ్రెస్ ఈస్థానాన్ని నిలుపుకొన్నది.

తణుకులో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు

తణుకు నియోజక వర్గంనుంచి శ్రీ హరిశ్చంద్ర ప్రసాద్ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైనారు. కాంగ్రెస్ ఈ స్థానాన్ని దక్కించు కొన్నది.

గూటిలో కమ్యూనిస్టు అభ్యర్థి విజయం

అనంతపురం జిల్లా గూటి నియోజక వర్గంనుంచి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ వి.కె. ఆదినారాయణరెడ్డి రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైనారు. కమ్యూనిస్టు అభ్యర్థికి 9555 ఓట్లు స్వతంత్రపార్టీ అభ్యర్థికి 8122 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థికి 7589 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి ఆర్. సుల్తాన్‌కు 7045 ఓట్లు లభించాయి.

కైకలూరులో కాంగ్రెసు విజయం

ప్రస్తుత శాసనసభ్యులు శ్రీ కె. అప్పారావు కైకలూరు అసెంబ్లీ నియోజక వర్గం నుంచి తిరిగి ఎన్నికయ్యారు.

పాయకరావుపేటలో కమ్యూనిస్టు అభ్యర్థి విజయం

పాయకరావుపేట(షెడ్యూలుకులాల) నియోజక వర్గంనుంచి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ మండే పిచ్చయ్య కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించి రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికైనారు.

కాంగ్రెస్ ఈస్థానాన్ని కోల్పోయింది. కమ్యూనిస్టు అభ్యర్థికి 18450 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి (ప్రస్తుత శాసనసభ్యుడు) శ్రీ ముత్యాల పోతదానుకు 11880 ఓట్లు లభించాయి.

తెనాలిలో కాంగ్రెస్ గెలుపు

తెనాలి అసెంబ్లీ నియోజక వర్గం నుంచి ప్రస్తుత శాసన సభ్యుడు శ్రీ అలపాటి వెంకట రామయ్య (కాం) 6 వేల వోట్ల ఆధిక్యతతో గెలుపొందారు.

మహబూబ్‌నగర్‌లో స్వతంత్ర అభ్యర్థి గెలుపు

మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థి శ్రీ యం. రామిరెడ్డి గెలుపొందారు.

మధ్యప్రదేశ్

(1 వ పేజీ తరువాయి)

నందలాల్ పొద్దార్ (స్వ): 854

చెల్లని ఓట్లు : 811

ప్రస్తుత సభ్యుడు: రజ్‌దాన్ కున్వాల్ కిషోరి (కాం).

ఉకామ్‌ఘుర్

స్వతంత్రఅభ్యర్థి శ్రీ జ్ఞానేంద్రా సింగ్ దౌన్ 26 వేల ఓట్ల ఆధిక్యతతో ఎన్నికయారు.

వివరాలు:

మొత్తం ఓట్లు:	66,987
పోలయినవి:	88,546
జ్ఞానేంద్ర సింగ్ దౌన్ (స్వ)	80,446
అధ్వర్యు పితాంబర్ (కా):	3,181
అమ్బరబాల్ పావింద్ర (స్వ.)	2,285
చెల్లనివి:	2,616

ఆఖరు ఇద్దరు అభ్యర్థులూ ధరావత్తు కోల్పోయారు.

ప్రస్తుత సభ్యుడు: రామకృష్ణ(కాం.)

హర్సుద్

స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ భీమ్‌సింగ్ రావ్ ఎన్నికయ్యారు.

వివరాలు:

మొత్తం ఓట్లు	: 57,800
పోలయినవి	: 29,828
రావ్ భీమ్ సింగ్ (స్వ.పా.):	10,576
బాబూలాల్ (కాం)	: 9,400
ప్రేమ్‌చంద్ (జ.సం.)	: 7,342
చెల్లని ఓట్లు	: 2,505

ప్రస్తుత శాసన సభ్యుడు : కాలుసింగ్ షేర్ సింగ్ (కాం)

ఖాల్వా

స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ హీరాలాల్ ఎన్నికయారు.

మొత్తం ఓట్లు	: 51,596
పోలయినవి	: 19,474
హీరాలాల్ (స్వ.పా.)	: 8,486
రామ్‌సింగ్ (కాం)	: 5,136
బాబూలాల్ (జ.సం.)	: 3,158
అమిల్యా (స్వ)	: 824
చెల్లని ఓట్లు	: 1,875

శ్రీ అమిల్యా దరావత్తు కోల్పోయారు.

ప్రస్తుత సభ్యుడు. రామ్‌సింగ్ (కాం).

నోఖిగార్ ఘర్

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేశ్ మాల్ భండారీ ఎన్నికయ్యారు.

వివరాలు:

మొత్తం ఓట్లు :	52.441
పోలయినవి :	20,514
గణేశ్ మాల్ భండారీ కాం :	12.028
చంద్రమోహన్ దాస్ (పి. యస్. పి.):	4,478
మాగంలాల్ (జ. సం):	1,800
మంగళ్ దాస్ (రి. పా) :	789
చెల్లని ఓట్లు :	1924

చివరి అభ్యర్థులు ఇద్దరూ ధరావత్తు కోల్పాయారు.

ప్రస్తుత సభ్యుడు: విజయలాల్ (కాం).

ఇండోర్ సిటీ (పశ్చిమ)

మధ్యప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ మిశ్రీలాల్ గంగ్వాల్ (కాం) ఇండోర్ పట్టణ పశ్చిమ నియోజకవర్గం నుంచి 5768 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు

హట్టా

హట్టా అసెంబ్లీ నియోజక వర్గంనుంచి స్వతంత్ర అభ్యర్థి శ్రీ అగాల్ కిషోర్ ఎన్నికయారు.

వివరాలు:

మొత్తం ఓటర్ల సంఖ్య :	49.800
పోలయినవి :	21,722
అగాల్ కిషోర్ (స్వ):	7,682
ఇందిర (కాం) :	7,442
రామ్‌నాథ్ (జ.సం.).	3,805
లఖన్ సింగ్ (పెహ్. యం. యస్.):	1,875
చెల్లని ఓట్లు :	1,418

(చివరి అభ్యర్థులు ఇద్దరూ ధరావత్తు కోల్పోయారు. ప్రస్తుత సభ్యుడు: గయప్రసాద్ (కాం).

మధ్యప్రదేశ్ స్పీకర్ ఎన్నిక

జబ్బల్‌పూర్ [ఓకటి]

నియోజకవర్గంనుంచి మధ్యప్రదేశ్ శాసనసభ స్పీకరు పండిట్ కుంజిలాల్ దుబే ఎన్నికయారు.

భండేర్

భండేర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రాజారాంసింగ్ ఎన్నికయారు.

వివరాలు:

మొత్తం ఓటర్లు:	55,856
పోలయినవి:	24,147
రాజారాంసింగ్ (కాం):	11,257
నెక్సోరాం (స్వ):	5.406
మహేంద్రసింగ్ (స్వపా):	3 309
హరిజారాయణ్ -పి.యస్ ఎ)	2 385
చెల్లని ఓట్లు:	1 790

(ఆఖరి ఇద్దరు అభ్యర్థులూ ధరావత్తుకోల్పోయారు). ప్రస్తుత సభ్యుడు రాజారాంసింగ్ (కా)

గుణా

గుణా అసెంబ్లీ నియోజకవర్గజనుంచి హిందూ మహాసభ అభ్యర్థి శ్రీ బింద్రావన్ ప్రసాద్ ఎన్నికయారు

వివరాలు: మొత్తం ఓట్లు 66 307

పోలయిన ఓట్లు:	30 193
బింద్రావన్ ప్రసాద్ (హిందూ మహాసభ):	12 958
సీతారాం టాక్సే (కాం)	10 989
నాథూలాల్ మాహోర్తి (జన సం)	4 466
చెల్లని ఓట్లు:	1 785

(ఆఖరి అభ్యర్థికి ధరావతు దక్కలేదు

ప్రస్తుత సభ్యుడు: దౌల్తారామ్(కాం

రెవెన్యూ ఉపమంత్రి గెలుపు

జబ్బల్‌పూర్ (ముడు) అసెంబ్లీ నియోజకవర్గంనుంచి మధ్యప్రదేశ్ రెవెన్యూ శాఖ ఉపమంత్రి శ్రీ జగ్ మోహన్ దాస్ (కాం.) ఎన్నికయ్యారు

ఇండోర్ సిటీ (తూర్పు)

ఇండోర్ పట్టణ తూర్పు నియోజక వర్గంనుంచి మధ్యప్రదేశ్ అసెంబ్లీకి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గంగారాంతివారి ఎన్నికయ్యారు.

మద్రాసులో ఉన్నప్పుడు

GUPTAS' AJANTA HOTEL

గుప్తాస్ అజంతా హోటల్ లో

మకాం చేయండి

32 రాయపేట హై రోడ్

—శుభ్రమైన వసతి—

—రుచికరమైన భోజనం—

—అధునిక సౌకర్యాలు—

—ఫోన్ : 84491 (5 లైన్లు—

ప్రణాళిక ద్వారా మీకు కలిగే ప్రయోజనాలు

ఇతోధికమైన ఆరోగ్య సదుపాయాలు

పల్లెలకీ, పట్టణాలకీ స్వచ్ఛమైన మంచినీటి సదుపాయం

14 600 ఆస్పత్రులు వైద్యశాలలు 2 40 100 పడకలు

81 000 డాక్టర్లు 10 000 మాతాశిశు ఆరోగ్య కేంద్రాలు

మలేరియా క్షయ మశూచి మొదలైన వ్యాధులను

అరికట్టే పద్ధతులను ప్రవేశపెట్టడం ద్వారా

మూడవ ప్రణాళిక అభివృద్ధికి ప్రజల ఆరోగ్యాభివృద్ధి

ప్రణాళిక విజయానికి తోడ్పడండి తద్వారా

మూడవ పంచవర్ష ప్రణాళిక

ప్రతి ఒక్కరికీ ఆనందదాయకమైన జీవితం

DAM 79

టెండరు ప్రకటన

వరంగల్ నీటి సరఫరా పథకం - ధర్మసాగర్ చెరువునుంచి వడ్డపల్లి ఫిల్టర్ల వరకు 24 అంగుళాల వ్యాసంగల ఆర్. సి. సి. రావాటర్ గ్రావిటీ మైన్‌ను వేయడానికి, జోడించడానికి. పరీక్షించడానికై లంప్సమ్ కాంట్రాక్టు పై సీలు వేసిన టెండర్లను వరంగల్‌లోని పట్టణ నీటి సరఫరా డ్రైనేజి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు 1962 మార్చి 28 తేదీ వరకు స్వీకరిస్తారు టెండర్లను అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు తెరుస్తారు

టెండరు ప్రకటన వివరాలు, షెడ్యూలు, ఇతరవివరాలకై సెల్స్‌టాక్స్‌తో సహా రూ. 19.38 న. పై. లను - (పందొమ్మిది రూపాయల ముప్పై ఎనిమిది నయాపైసలు మాత్రం-)చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పట్టణ నీటిసరఫరా డ్రైనేజి డివిజన్, వరంగల్ చిరునామా నుంచి పొందవచ్చు. ఈ డబ్బును "పి. డబ్ల్యు. డి. 8 ఇతర చెల్లింపులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పట్టణ నీటి సరఫరా డ్రైనేజి డివిజన్" పేరిట వరంగల్‌లోని పట్టణ నీటి సరఫరా డ్రైనేజి విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు భాషా క్రింద జమకట్టాలి మని అర్థరు ద్వారా పంపిన డబ్బు స్వీకరించబడదు. ఈ మొత్తాన్ని ఏ పరిస్థితులలోను తిరిగి ఇవ్వడం జరుగదు.

పైన తెలిపిన నిర్ణీత ఫారములలోనే టెండర్లను పూర్తిచేసి పంపాలి టెండరు ఫారములు కావలసినవారు అందుకై 1962 మార్చి 15 వ తేదీలోపలనే దరఖాస్తులను పెట్టుకోవాలి. ఈ తేదీ తరువాత వచ్చిన దరఖాస్తులు సామాన్యముగా పరిశీలించబడవు.

పని ఖరీదు రూ. 2,27,888 లు, డిపాజిట్ చేయవలసిన ఎర్నెస్టు ధనం రూ. 5,700 లు - (ఐదు వేల ఏడువందల రూపాయలు మాత్రం)

[వం]ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,

పట్టణ నీటి సరఫరా, డ్రైనేజి, డివిజన్, వరంగల్.

పార్టీ భేదాభిప్రాయాలుండినను సరే,



కుటుంబంలో అందరి ఓట్లు

నూట్రైన్ కి

Nutrine Sweets

నూట్రైన్ కన్ఫెక్షనరీ కంపెనీ ప్రయివేట్ లిమిటెడ్,

చిత్తూరు, ఆంధ్రప్రదేశ్

ఆకాశవాణి

మంగళవారం
27.2.62

హైదరాబాద్ -ఎ

416.4 మీ (740 కిలోసై)

ఉ 6-30 సుప్రభాతం 6-35 భక్తి గీతాలు (విజయవాడనుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 విజయవాడవలె 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 గులాం మహమ్మద్ ఖాన్ 8-45 ప్రసార సమాప్తి.

మ: 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 భోవనా చట్టోపాధ్యాయ 1-15 పూరాణ్: ఖయాల్ 1-30 వాద్య సంగీతం 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ విభవలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ విభవలె 2-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 సాహిత్య సందిని (విజయవాడనుండి రిలే) 6-30 నగరవాణి 7-00 తెలుగులో వార్తలు 7-15 మరాఠీ శ్రోతలకు 7-30 సుగం సంగీత్ 7-45 రేడియో వార్తావాహిని 7-55 విరామ సంగీతం 8-00 ప్రసంగము(ఉర్దూ)8-10విరామసంగీతం 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-25 విరామ సంగీతం 8-30 డి. శేషగిరిరావు వయోలిన్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 రవిశంకర్ : సితార్ 9-45 అశాలతా కులకర్ణి : గీత్ భజన్ 10-00 ప్రకాశ తీ ముస్రిప్ : ఖయాల్ 10-15 రవిశంకర్ సితార్ 10 30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

హైదరాబాద్ బి

360 12 మీ (4990 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాదు ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 (తరువాయి)

49 02 మీ (6120 కిలోసై)

8 00 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 11-40 హైదరాబాద్ ఎ వలె 12-10 వేద శ్రీరామశర్మ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-00 డి. శేషగిరిరావు : వయోలిన్ 2-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె 6- 30గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-45 హైదరాబాద్ ఎవలె 8-00 నాటిక (విజయవాడ నుండి రిలే) 8-30 హైదరాబాద్ ఎ వలె 9 15 శాస్త్రీయ సంగీత్ 9-30 హరికథ (విజయవాడనుండి రిలే) 10-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రోదయం 6-35 భక్తి గీతాలు 6-55 ప్రసార విశేషాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 ఉప్పలపాటి లక్ష్మీనారాయణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి

మ: 11 30 లలిత సంగీతం 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే) 12-10 లలిత సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 పేరంటం శ్రీల కార్యక్రమము 1-30 ఉప్పలపాటి లక్ష్మీనారాయణ 1-50 తెలుగులో వార్తలు2-00 ప్రసార సమాప్తి

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 సాహిత్య సందిని 6 30 గ్రామస్థులకార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-45 రేడియో వార్తావాహిని (హైదరాబాద్ నుండి రిలే) 8-00 బాలచరితం 8-30 ఉభయ భాషలలోపరి 8-45 ఫిల్మ్ సంగీతం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 శాస్త్రీయ సంగీతం 9-30 వెంకటాద్రిస్వామి చరిత్ర 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

Printed by K. R. Pattabhiram. B.A for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E. Editor: Gora Sastri.

వివిధ రాష్ట్రాలలో ఎన్నికల తుది ఘట్టం

బొంబాయిలో

బొంబాయి, ఫిబ్రవరి 25

బొంబాయిలోని నాలుగు లోక్‌సభ, 24 శాసనసభ నియోజకవర్గాలలో నేడు పోలింగు ప్రారంభమైంది.

రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్, ఆచార్య కృపలానీ పోటీ చేస్తున్న ఉత్తర బొంబాయి నియోజకవర్గంలో పోలింగు మమ్మరంగా జరుగుతున్నది.

ఈ నియోజకవర్గంనుంచి మరో నలుగురు ఇండిపెండెంట్ అభ్యర్థులు,హిందూ మహాసభ, రామరాజ్య పరిషత్తు, అభ్యర్థులుకూడా పోటీ చేస్తున్నారు.

కలకత్తాలో

కలకత్తా, ఫిబ్రవరి 25

కలకత్తా నగరంలోని 4 లోక్ సభ 26 అసెంబ్లీ నియోజకవర్గాలలో నేడు పోలింగు ప్రారంభమైంది.

ఈ నియోజకవర్గాలలో మొత్తం 10 లక్షలు 56 వేల ఓటర్లు ఉన్నారు.

పశ్చిమ బెంగాల్‌లోని కూచ్‌బిహార్, జాల్‌పాయ్‌గురి, డార్జిలింగ్, పశ్చిమ దినాజ్‌పూర్, మాల్దాహిరా, 24 పర్గనాలలోని, 22 అసెంబ్లీ నియోజకవర్గాలలోను పాక్షికంగా 7 లోక్ సభనియోజక వర్గాలలో కూడా నేడు పోలింగు ప్రారంభమైంది.

నగరంలో నేడు ముమ్మరంగా పోలింగు ప్రారంభమైంది. ఫ్యాక్టరీ కార్మికులు హెచ్చు మంది పోలింగు బూతులవద్ద క్యూలలో నిలబడి ఓటు చేయడానికి ఆతురతతో ఎదురు చూస్తున్నారు.

కేంద్ర న్యాయశాఖా మంత్రి శ్రీ ఆశోక్ సేన్, లోక్‌సభలో కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ పోటీ చేస్తున్న నియోజకవర్గాలలో కూడా నేడే పోలింగు జరుగుతున్నది.

మహారాష్ట్రలో

బొంబాయి, ఫిబ్రవరి 25

మహారాష్ట్రలో ఆఖరు రోజున నేడు పోలింగ్ ప్రారంభమైనది.

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి డాక్టర్ పంజాబ్ రావ్ దేశ్‌ముఖ్, న్యాయశాఖా ఉపమంత్రి శ్రీ ఆర్. ఎమ్. హజర్నావిస్, పి.ఎస్ పి. నాయకులు ఎన్. జి. గోరే, ఎస్. ఎమ్. జోషి, పోటీచేస్తున్న లోక్‌సభ నియోజక వర్గాలలోకూడా నేడు పోలింగ్ ప్రారంభమైనది.

రాజస్థాన్‌లో

జైపూర్, ఫిబ్రవరి 25

రాజస్థాన్‌లో 22 లోక్‌సభ. 68 అసెంబ్లీ నియోజక వర్గాలలో నేడు పోలింగు ప్రారంభమైనది.

నేటి పోలింగులో సూమారు 84లక్షల మంది ఓటర్లు పాల్గొన్నారు.

ఈ 22 లోక్‌సభ నియోజక వర్గాలలో మొత్తం 111 మంది అభ్యర్థులు, 68 అసెంబ్లీ నియోజక వర్గాలలో 350 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

మధ్యప్రదేశ్‌లో

భోపాల్, ఫిబ్రవరి 25

ఈ సాధారణ ఎన్నికలలో ఆఖరు రోజుగా నేడు మధ్యప్రదేశ్‌లోని 4 లోక్‌సభ, 36 అసెంబ్లీ నియోజక వర్గాలలో పోలింగు ప్రారంభమైనది.

తొలి అమెరికన్ వ్యోమగామి జాన్ హెచ్. గ్లెన్

జీవిత విశేషాలు

వాషింగ్‌టన్ ఫిబ్రవరి 25

తొలి అమెరికన్ భూప్రదక్షిణలు చేయటానికి వ్యోమగామిగా 40 సంవత్సరాల ప్రాయపు జాన్ హెచ్. గ్లెన్ జూనియర్‌ని ఎందుకు ఎంచుకున్నదీ తెలుసుకోవటం సులభం.

ఉత్సాహం, పట్టుదల ఈ స్వచ్ఛంద సేవకునకు ప్రావీణ్యం, అర్హత, సంకల్ప బలం సమపాళ్ళలో ఉన్నవి. అమెరికన్ అంతరిక్షయాత్రికులకు ఉండవలసిన ప్రమాణం ఇదే.

బాల్యంనుంచి వైమానిక యుగపు సవాలుకు ఉత్తేజితుడైన గ్లెన్ సాహసోపేతుడైన వైమానికుడుగా ప్రసిద్ధి పొందాడు. ఆధునిక అంతరిక్ష శాస్త్రాన్ని తగినంతగా అవళింపు చేసుకొన్నారాయన. వైమానికుడు ఆయన పరిపక్వత సాధించిన దశలో, అంతరిక్షంలో భూప్రదక్షిణలు చేసే సంక్లిష్ట సాహసోపేత కార్యానికి తగిన శారీరక, మానసిక రక్షణలుగల వ్యక్తికోసం జరిగే అన్వేషణలో గ్లెన్ వరప్రసాదంలా లభించాడు.

పడుగురు అమెరికన్ వ్యోమగాములలో వయసులో పెద్దవారైనా, దీక్షాదైన గ్లెన్ మంచి ఆరోగ్యవంతుడు. రోజూ ఉదయమే రెండుమైళ్లు పరుగెత్తుతుంటారు, అన్నిరకాల విమానాలు నడపటంలో ఈయనకు గల గొప్ప అనుభవంలో అత్యున్నత సాంకేతిక సామర్థ్యం సంతరించుకొన్నాడు. అత్యవసర పరిస్థితులేర్పడిన పక్షంలో వాటిని అధిగమించగల శక్తి ఈయనకున్నదనే విశ్వాసం నర్యాత్రా కనుపిస్తున్నది.

సన్నగా ఉన్న కండ పుష్టిగల గ్లెన్ ఆనక్తి ఒక్క యంత్రాలకే పరిమితమై ఉండలేదు. కుటుంబంపట్ల ఈయనకు అమిత శ్రద్ధ. ఇద్దరుపిల్లల తండ్రి ఈయన, ధార్మిక చింతగలవారు గ్లెన్ (ప్రెసిబిటేరియన్ చర్చికి చెందిన వారు). వ్యోమగామిగా ఆయన గడించిన కీర్తికి ముఖ్య కారణం ఆయన సతీమణి అన్నా బిడ్డెలు,-జాన్ డేవిడ్, కెరోలిన్ అన్ తతిమ్మా కుటుంబ సభ్యులు

తొలి అమెరికన్ భూ ప్రదక్షిణ వ్యోమగామిగా ఈయన ఎన్నిక కావటంతో మహా సాహస కార్యానికి ఉపక్రమించ బోతున్నానని గుర్తించినా, ఈ విజయం విస్తృత ప్రచారం జరిగినా అతి నిరాడంబరంగా కనపడతారు గ్లెన్.

"నిజమైన తొలి అమెరికన్ వ్యోమగామి కావటమనేది వ్యోమదాములమైన మాకు చాల తీవ్ర విషయం. ఎవరు మొదట, ఎవరు తర్వాత అనే భావన రాకుండా చూడటానికే మేముప్రయత్నిస్తున్నాము. చరిత్రలో గొప్ప ప్రాముఖ్యం వహించగల ఈ సమయంలో మా భూమికల విషయంలో మేము అదృష్టవంతులమని ఆనంద పడుతున్నాము. ఇటువంటి గొప్ప సాహస కార్యాలలో పాల్గొనే అవకాశంమాలో ప్రతి ఒక్కరికీ లభిస్తుందని మా విశ్వాసం మొదటియాత్ర ఎవరిది అనే దానికంటే ఇదే ముఖ్యం" అన్నారు గ్లెన్.

తన విజయాలు గాని, తన సహచరుల విజయాలు గాని నిజానికి,వ్యోమ విజయానికి మానవుని మహత్తర ప్రయత్నంలో మైలు రాళ్ళు మాత్రమే"నని మా భావన" అన్నారాయన.

ఈ మహత్తర కార్యానికి గ్లెన్‌కగల అర్హతలేమిటి?

గ్లెన్ అమెరికా మధ్య పశ్చిమరాష్ట్రమైన ఒహాయోలోని కేంబ్రిడ్జి అనే చిన్న బస్తీలో 1921 జూలై 18న జన్మించాడు ఆరు సంవత్సరాల ప్రాయంలోనే సైన తిరిగే విమానాలనుచూస్తూ ఉంటే వాటిలో విహరించాలన గట్టి కోర్కె జనించింది. గ్లెన్‌కి.

చదువుకొనేటప్పుడు ఈ కోర్కె జనించింది గ్లెన్‌కి.

చదువుకొనేటప్పుడుఈకోర్కెమరింత బలపడింది. ఒహాయో ముస్కింగనా కాలేజీలో మూడేళ్లు చదివిన తర్వాత రెండవ ప్రపంచయుద్ధంలో మెరైన్ దళాల పైలట్‌గా చేరాడు గ్లెన్ అప్పటి విమానాలకు నడపటంలో గ్లెన్ ప్రదర్శించిన విజ్ఞానం, పసిఫిక్‌లో తర్వాత కొరియాలో ఆయన కనపరచిన సామర్థ్యం ఫలితంగాఆయనకు అయిదు డిసింగ్విష్డ్ ఫ్లయింగ్ క్రాసులు 12 ఏయిర్ పతకాలు లభించినవి. యుద్ధానంతరం ఆయన ఉన్నత వైమానిక శిక్షణలో అధ్యాపకుడుగా పనిచేశారు.కొత్తరకాల విమానాలు తయారు చేసే పథకాలకు బాగా తోడ్పడినారు. గ్లెన్ అమెరికన్ నౌకాదళ టెస్టు పైలట్ స్కూలు పట్టభద్రుడు. మేరీ ల్యాండ్ యూనివర్సిటీ, తదితర పాఠశాలలో ప్రత్యేక ఉన్నత శిక్షణ పొందాడు. 1957లో గ్లెన్ తొలి సారిగా ధ్వనిని మించిన వేగంతో లాస్ ఏంజలిస్‌నుంచి న్యూ యార్కు కు 3 గంటల 23 నిమిషాలలో జెట్ విమానాన్ని నడిపారు.

ప్రస్తుతం మెరైన్ దళాలలెఫ్టినెంట్ కర్నల్‌గా ఉన్నగ్లెన్‌కి వివిధ రకాల విమానాలను రకరకాల వాతావరణ స్థితిగతుల్లో నడపటంలో 5,000 గంటలకు పైగా అనుభవం ఉన్నది. నేడు తాను వ్యోమగామి కావటానికి ఇవే ముఖ్యకారణాలని ఆయన విశ్వాసం, "వ్యోమగామికి ముఖ్యంగా కావలసిన ఆత్మ విశ్వాసం అనుభవం, కంటే విలువైనది" అంటారాయన.

1959లో నాసా శాలూకు"ప్రాజెక్టు మెర్క్యురీ కార్యక్రమానికి జరిగిన ఎన్నికల్లో ఎంచుకోబడిన ఏడుగురిలో గ్లెన్ ఒకరు. అప్పటినుంచి భూప్రదక్షిణలకు అమెరికా చేస్తున్న ఏర్పాట్లలో గ్లెన్ కీలకపు వ్యక్తిగా పరిగణించబడినాడు రెండేళ్ళపాటు జరిగిన కఠోర శిక్షణలో ఈయన విజయం సాధించారు. ఇంతకు ముందు ఆలెన్ టి. షెపెర్డుజూనియర్ కేప్టెన్ వర్జిల్ ఎల్. గ్రిసమ్ అంతరిక్ష యానం చేసినప్పుడు గ్లెన్ చారి ప్రత్యామ్నాయ అభ్యర్థిగా ఎంచుకోబడినారు.

ఏడుగురు అమెరికన్ వ్యోమగాముల తరపున మాట్లాడుతూ ఇట్లా అన్నారు మానవ వ్యోమయాన ప్రారంభాన్ని మనం గొప్ప విజయంగా పరిగణిస్తున్నాము. మానవుడు ఎన్నడూ కనివిని ఎరుగని అపూర్వ విజయమే కావచ్చు ఇది. ఈ సమయంలో ఇక్కడ మనం ఉండి, ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొన గలగటం మన అదృష్టం"

తనను గురించి. గొప్ప వీరుడనిగాని, మానవాతీతుడనిగాని భావించనవసరం లేదని పునరుద్ఘాటించారాయన. "నేను ఎప్పుడూ ఎలాంటి వ్యక్తినో ఇప్పుడూ అలాంటి వాడినే అయితే ఇంతకు ముందుకంటే ఇకముందు అధనపు అనుభవం పొందవచ్చును" అన్నారు గ్లెన్

గ్లెన్ మరొక మాట అన్నారు ఈ మాటలో బూటకమేమీ లేదు "మనం ముందు ముందు నిర్వహించబోయే మహా కార్యానికి ఇది తొలి మెట్టు, గట్టి శాస్త్రీయ ప్రాతిపదిక" అన్నారు

టిబెట్ కాందిశీకులకు పునరావాసం

కల్పించడం అవసరమని శూల్‌త్రిం అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25

టిబెట్‌పై చైనా జరిపిన దండయాత్రి మూలంగా అరవై వేలమంది టిబెటన్లు భారతదేశం, నేపాల్, భూటాన్‌లలోకి పారిపోయి వచ్చారనీ అందులో మూడు వంతుల మందికియిప్పటికి పునరావాస సౌకర్యం ఏర్పడదని టిబెట్ నాటక బృందం నాయకుడు శ్రీ శూల్‌త్రిం నిన్న యిక్కడ పత్రికా సమావేశంలో తెలియ చేశారు టిబెట్ కాందిశీకుల నిధికి విరాళాలు వసూలు చేసేందుకు నాటక బృందం ఈ నెల 26,27 తేదీలలో గాంధీభవన్‌లో రెండు నాటక ప్రదర్శనాలు యివ్వనున్నది. ఈ బృందంలో 63మంది సభ్యులు ఉన్నారు అందులో నన్నెందు మంది స్త్రీలు, 18గురు పిల్లలుఉన్నారు.

భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు టిబెట్ కాందిశీకుల పునరావాసానికి ఏర్పాట్లు చేస్తున్నవనీ, యిటీవలే మైసూరు రాష్ట్రంలో మూడు వేల మందికి సౌకర్యం కలిగించారని శ్రీ శూల్‌త్రిం పేర్కొన్నారు

తమ నాయకుడు దలైలామా, భారత ప్రభుత్వ సహకారంతో ఈ సమస్య త్వరలో పరిష్కారం కాగలదని తాను ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు

తమ దేశాన్ని, స్వాతంత్ర్యాన్ని. సంస్కృతిని రక్షించుకొనేందుకే టిబెటన్లు దేశం వదలి వచ్చారనీ, తమనాటక ప్రదర్శనలు జరిగే పాత్రలలో పత్రికలు అన్ని విధాలా సహాయ పడవలెనని ఆయన అభ్యర్థించారు

బొంబాయి రేవు కార్మికుల సమ్మె

బొంబాయి, ఫిబ్రవరి 25

బొంబాయి ఫ్లోటిల్లా రేవు కార్మికులు 865 మంది గత రాత్రినుంచి సమ్మె చేస్తున్నందు వల్ల పని అంతా ఎక్కడి కక్కడే స్థంభించి పోయింది.

రాత్రిపూట పనికి అలవెన్సును పెంచాలని కోరుతూవారు సమ్మె చేస్తున్నారు.

అమెరికా అటార్నీ జనరల్ రాబర్ట్ కెన్నెడీ, ఆదున సతి ఇటీవల ప్రపంచ పర్యటన జరిగిన సందర్భంలో టోక్యో సందర్శించారు. అప్పుడు జపాన్ బాలికలు రాబర్ట్ కెన్నెడీ సతికి పుష్పాలు బహూకరిస్తున్న దృశ్యం.

పోర్చుగల్ స్పెయిన్ బహిష్కరణకు సమితి ఆర్థిక సంఘ నిర్ణయం

అడ్డీస్‌అబాబి, ఫిబ్రవరి 25

పోర్చుగల్, స్పెయిన్ దేశాలను ఐక్యరాజ్యసమితి ప్రత్యేక ఆరిక వ్యవహారాల కమిషన్‌నుంచి బహిష్కరించాలని సిఫార్సు చేసేలదుకు కమిషన్ నిన్నటిరాత్రి యిక్కడ తీర్మానించింది

ఆఫ్రికాలో పరాధీన ప్రాంతాలకు చెందిన ప్రతినిధులకు కమీషన్ సభ్యత్వం కలిగించాలన్న తీర్మానాన్ని పాటించనందుకు ఆ రెండు దేశాలను బహిష్కరించాలంటూ ఆఫ్రికాలోని పది రాజ్యాలతో కూడిన ఉపసంఘం ప్రతిపాదించిన ముసాయిదా తీర్మానం పై విధంగా తీర్మానించడం జరిగింది. ఫ్రాన్సు బ్రిటన్, బెల్జియం, దేశాలకు ఓటు హక్కులేకుండా శాశ్వతాలిక ప్రాతిపదికపై కమీషన్ సభ్యత్వం కొనసాగించేందుకై సిఫార్సు చేయడానికికూడా కమీషన్ మరొక తీర్మానం ఆమోదించింది. పైన పేర్కొన్న మూడు దేశాలకు ప్రస్తుతం కమీషన్‌లో పూర్తి సభ్యత్వం ఉంది.

న్యూయార్కులో రానున్న సమావేశంలో చర్చించడానికి సమితి, ఆర్థిక. సాంఘిక వ్యవహారాల సంఘానికి ఈ సిఫార్సులను అందచేస్తారు.

మొజాంబిక్, అంగోలా, పోర్చుగీస్, గినీ ప్రాంతాలకు ప్రాతినిధ్యం కల్పించే సమస్య పోర్చుగల్‌కు సంబంధించిన అంతరంగిక వ్యవహారమని పోర్చుగీస్ ప్రతినిధి హాడ్ నియర్ విర్ ఉపసంఘంలో తెలియజేశారు మౌనం చాల్చి స్పెయిన్ ప్రతినిధిని తనఅభిప్రాయాన్ని తెలియచేయమని కోరగా, ఆయన ఉపన్యాసంలో సంఘ సభ్యులపై విరుచుకపడ్డారు.

గోవాలో ముగ్గురు పోర్చుగీసుల విడుదల

లిస్బన్‌కు పయనం

బొంబాయి, ఫిబ్రవరి 25

గోవాలో నిర్బంధంలో ఉన్న ముగ్గురు పోర్చుగీసు పౌరులు నేడు ఉదయం విమానంలో లిస్బన్ వెళ్ళారు

ఈ ముగ్గురూ పత్రికా ప్రతినిధులే ఒకతను పత్రికా విలేకరి. తక్కిన యిద్దరు టెలివిజన్ ఫోటోగ్రాఫర్లు.

గోవా సైనికాధికారులు వీరిని విడుదలచేసి, తక్షణం లిస్బన్ వెళ్ళాలని అనుమతి పత్రాలు జారీచేశారు.

హైదరాబాదు, ఫిబ్రవరి 25

కాకినాడలోని జగన్నాయకపురం యింజనీరింగు కళాశాలలలోనున్న నబ్ పోస్టాఫీసులు యికనుండి పెద్దపోస్టాఫీసులతోపాటు పుత్తరములు బట్వాడా చేస్తూంటాయి, ఇవి, కాకినాడ-పెద్ద పోస్టాఫీసు, కాకినాడ-1, జగన్నాయకపురం, కాకినాడ-2, ఇంజనీరింగు కళాశాల. కాకినాడ-3 అను జోనల్ నంబరు ప్రకారముండును

ఈ విషయాన్ని నేడిక్కడ ఆంధ్ర సర్కిల్ పోస్టు మాస్టర్ జనరల్ సూచిస్తూ యిది ప్రజలకు సుళువుగా నుండి పుత్తరమురబట్వాడా తొందరగా రుగునని ఆశిస్తున్నారు,

క్యూబా ఆరోపణలపై భద్రతామండలి చర్చ

మంగళవారం జరుగుతుందని అడ్లాయ్ స్టీవెన్సన్ ప్రకటన

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 25

అమెరికా క్యూబాపై ఒత్తిడి తెచ్చి జోక్యం చేసుకొంటున్నదని క్యూబా తెచ్చిన కొత్త ఆరోపణలను పరిశీలించేందుకు భద్రతా మండలిని వచ్చే మంగళవారం సమావేశ పరుస్తున్నట్లు మండలి అధ్యక్షుడు అడ్లాయ్ స్టీవెన్సన్ (అమెరికా) నిన్న ప్రకటించారు.

స్వస్థలంలో నెహ్రూ వోటు

అలహాబాద్, ఫిబ్రవరి 25

తమ స్వస్థలమైన అలహాబాదులో ప్రధాని నెహ్రూ నేటి ఉదయం వోటు చేశారు.

ఇక్కడకు చేరినవేటనె శ్రీ నెహ్రూ కల్నల్ గంజ్ కాలేజీలో ఏర్పాటైన పోలింగు కేంద్రానికి కారులో వెళ్ళి, అలహాబాదు నియోజకవర్గంనుండి లోక్ సభకు, ఉత్తర ప్రదేశ్ విధాన సభకు రెండువోట్లను వినియోగించుకున్నారు.

కేంద్ర ప్రభుత్వ హోంశాఖా మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అలహాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో పోటీ చేస్తున్నారు. ఆయనకు జనసంఘం అభ్యర్థి ప్రొఫెసర్ రాంగోల్ సనన్, శ్రీ ముబారక్ ముల్దార్, (స్వతంత్ర అభ్యర్థి)లతో పోటీ ఉంది.

అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న శ్రీమతి రాజేంద్రి బాజ్‌పాయ్‌కు ఏడుగురు ప్రత్యర్థులు ఉన్నారు. వారిలో సోషలిస్టు, ప్రజా సోషలిస్టు, జనసంఘం పార్టీల అభ్యర్థులు కూడా ఉన్నారు.

కాకినాడ పల్లి గూడెం, ఫిబ్రవరి 24

విద్యాశాఖా మంత్రి శ్రీ యస్.పి.పి. పట్టాభిరామారావు అచ్చంట లోనోకి యెన్నికల సభలో ప్రసంగిస్తూ యిచట గల వున్నత పాఠశాలను బహుళార్థ సాధక పాఠశాలగా మార్చుటకు లక్ష రూపాయలు మంజూరు చేసినట్లుగా చెప్పారు.

18 రాజ్యాల సభ:

కృశ్చేవ్ తుదివిజ్ఞప్తికి బ్రిటన్ మద్దతుతో కెన్నెడీ నిరాకరణ

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 25

మార్చి నెలలో నిరాయుధీకరణ చర్చలకై అధినాయక స్థాయిలో సభ ఏర్పాటుచేయాలని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ కడపటి సారిగా చేసిన విజ్ఞప్తిని అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడీ నిరాకరించారు ఆయన నిరాకరణను బ్రిటన్‌కూడా బలపరిచినది

సోవియట్ ప్రధాని విజ్ఞప్తికి కెన్నెడీ సమాధానంగా లేఖ పంపినాడని, పామ్ బీచ్‌లో ప్రైవేట్ హౌస్ కార్యాలయం నిన్న రాత్రి ప్రకటించిన పిదప ఈ విషయం తెలియవచ్చింది

జెనీవా నిరాయుధీకరణ సమావేశం అధినాయకుల చర్చలతో ప్రారంభం కావాలన్న కృశ్చేవ్ సూచనను తిరస్కరిస్తూ జూన్ నల 1వ తేదీన అధినాయకుల సభను ఏర్పాటు చేయడానికి కెన్నెడీ అభ్యంతరం చెప్పలేదని కూడా తెలుస్తున్నది.

అమెరికాచే 18వ అణ్వాస్త్రపరీక్ష

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 25

భూగర్భంలో అణ్వస్త్ర పరీక్షల కార్యక్రమం క్రింద అమెరికా నేడు 18వ అణ్వస్త్రాన్ని పేల్చింది నెవడా ప్రాంతంలో ఈ అణ్వస్త్ర పరీక్ష జరిగినట్టు అణుశక్తి సంఘం ప్రకటించింది.

శాంతి రక్షణకు రష్యా యత్నాలు

దేశభక్తి ప్రపూరిత యుద్ధామళవాలనుబట్టి చూచినట్లయితే సోవియట్ దేశ భూసైన్యాలలోని టాంకు దళాలు అనాటికే పటుతరమైనవిగా ఉండినట్లు వ్యక్తమవుతుంది. అంతేగాక గత యుద్ధంలో జరిగిన ప్రధాన పోరాటంలో టాంకు దళాలే ప్రముఖపాత్ర వహించి శత్రువుపై విజయానికి దోహదం చేసాయి. ఎదురు దాడుల సమయంలో బల్గోగ్రాడ్ వద్ద 15 టాంకు దళాలు రంగంలోకి వచ్చినప్పుడే సోవియట్ సైన్యాలు త్వరిత గతిని శత్రువు యొక్క 8,300 సైన్యాలను చుట్టుముట్టి హాటిని ఓల్గానది తీరంనుండి పశ్చిమ దిశకు తరిమి వేయగలిగాయి.

వివిధ పోరాటాల్లో మహోజ్వలపాత్ర

కుర్స్క్‌లోని భయంకర పోరాటంలో వేలకొలది సోవియట్ టాంకులు పాల్గొన్న ఫలితంగా సోవియట్ సైన్యాలు శత్రువును తరిమి కొట్టగలిగాయి. మొట్టమొదట శత్రువుల టాంకులపైన దెబ్బతీసి వాటిని నేపియర్ నదివరకూ 700 కిలోమీటర్ల దూరం తరిమాయి.

బైలోరష్యాలో నూ, పశ్చిమ ఉక్రెయిన్‌లోనూ వేసవిలో శక్తివంతమైన టాంకు దళాలను ఉపయోగించటం వల్ల శత్రుసేనలు త్వరితగతిని ఓడిపోయాయి. సోవియట్ సైన్యాలు విస్తులానదీతీరంవైపుకు 500 కిలోమీటర్ల లోపలికి చొచ్చుకు పోగలిగాయి.

1945 జనవరిలో విస్తులా స్థావరంనుండి సోవియట్ సైన్యాలు మరింత గట్టిదెబ్బతీయటంకూడా జరిగింది. ఈ పోరాటంలో అనేక వేల సోవియట్ టాంకులు పాల్గొన్నాయి.

ఈ దాడి ఫలితంగా సోవియట్ సైన్యాలు శత్రువు ఆధినంలో ఉన్న భూభాగంలోకి 600కిలో మీటర్ల దూరంలోకి 20 రోజుల్లో చొరుచుకొని పోయి, పోలెండును విముక్తి గావించి నాజీ జర్మనీ రాజధాని సమీపంలోకి చేరుకొన గలిగాయి. 6,300 సోవియట్ టాంకులు పాల్గొన్న బ్రహ్మాండమైన బెర్లిన్ పోరాటంలో దాదాపు పదిలక్షలశత్రు సైన్యాలు తుత్తునియలుగావింపబడ్డాయి. సోవియట్ టాంకు దళాలు త్వరితగతిని, మెలుకువతో యేలాపని చేయగలవో యీ పోరాటంలో రుజువయింది. బెర్లిన్ పట్టుకోటానికి నాజీ సైన్యాలతో జరిగిన ఘోర సమరంలో బ్రిటిష్, అమెరికన్ సైనికుల్లో ఒక్కరైనా పాల్గొనలేదన్న విషయాన్ని యీసందర్భంలో గుర్తుంచుకోవాలి. సోవియట్ టాంకు దళాలు బెర్లిన్‌ను పట్టుకొన్న తర్వాత తక్షణమే ప్రాగ్ వైపుకు ఉపక్రమించాయి. చెకోస్లొవాకియా రాజధానిని విముక్తి గావించటంతో యీరాష్ట్రంలో తమ చర్యలను పూర్తి చేసాయి. సైబీరియా ఈశాన్య దిశనుండి జపాన్ సైన్యాలను తరిమి వేయటంలో కూడా సోవియట్ టాంకులు ప్రముఖ పాత్రను వహించాయి.

టాంకుదళాల శౌర్య సాహసాలు

సోవియట్ టాంకుదళ సైనికులూ, టాంకుల నిర్మాతలూ దేశభక్తి ప్రపూరిత యుద్ధంలో దేశపట్ల తమ విధ్యుక్త ధర్మాన్ని యెంతో శౌర్య సాహసాలతో నెరవేర్చారు. శత్రువుపై విజయానికి అత్యంతగా దోహదం చేసారు ఈ సమయంవల్ల వారు ప్రజల హృదయాలను చూరగొన్నారు. టాంకుదళాలలోని అనేక బ్రిగేడ్లు, రిజిమెంట్లు రక్షణ యూనిట్లుగా మార్చబడ్డాయి. వాటికి బహుమతులు, బిరుదులు యివ్వబడ్డాయి. టాంకు దళాలలో రెండున్నర లక్షల మందికి, టాంకుల నిర్మాణ పరిశ్రమలో 9,000 కార్మికులకూ బిరుదులు, బహుమానాలు యివ్వబడ్డాయి, టాంకుదళ సైనికుల్లో, 1,142 మందికి 'సోవియట్ దేశవీర' అనే అత్యున్నత బిరుదు యివ్వబడింది.

శాంతి పరిరక్షణ

కమ్యూనిజం అంటే శాంతి. సోవియట్ దేశ కమ్యూనిస్టు పార్టీ. సోవియట్ ప్రభుత్వం శాంతిని పరిరక్షించి, పటుతరం చేయటానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. కాని అమెరికా 'సాటో'లోని దానిమిత్ర దేశాలు కత్తులను ఝుళిపిస్తున్నాయి.

సామ్రాజ్యవాదుల చర్యల ఫలితంగా అంతర్జాతీయ పరిస్థితిలో యేర్పడిన ఉద్రిక్తతను దృష్టిలో ఉంచుకొని 'సోవియట్' కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వము మాదేశ రక్షణను పటుతరం చేయటానికి, సాయుధ సైన్యాల పోరాట శక్తిని పెంపొందజేయటానికి కొన్ని చర్యలను తీసుకొన్నాయి.

సోవియట్ ప్రజలందరూ యీ చర్యలను హృదయ పూర్వకంగా ఆమోదిస్తున్నారు.

సోవియట్ సాయుధబలాల ఆకాంక్షలు కూడా తక్కిన సోవియట్ ప్రజలందరి కున్నలాంటివే సోవియట్ టాంకు దళ సైనికులు, ఇతర శాఖల సైనికులందరితో పాటు కలిసి దేశాన్ని జాగరూకతతో సంరక్షిస్తున్నారు. సామ్రాజ్యవాద దురాక్రమణ దాడులను తిప్పికొట్టేందుకు సోవియట్ సైనిక దళాలు తమ పోరాట శక్తిని పెంపొంద జేసుకొంటున్నాయి.

###